# ఉద్యమ కెరటం

నిజం.. రక్షతి రక్షితః

తెలుగు దినపత్రిక

UDYAMA KERATAM TELUGU DAILY

11.09.2024 బుధవారం Wednesday | సంపుటి (Volume): 1 సంచిక (Issue) : 146 | పేజీలు : 10 Pages : 10 | వెల: 5 RNI: TELTEL12329 | Published from : Asifabad, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahbubnagar, Medak, Nizambad, Rangareddy


## దేశాభివృద్ధిలో సైబర్ సెక్యూరిటీ కీలక భూమిక

- సైబర్ నేరాల నిరోధానికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక
- ఐదేళ్లలో 5 వేల సైబర్ కమాండోలకు శిక్షణ
- సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ఆవిర్భావోత్సవంలో అమిత్ షా

4 లో..





### కరీంనగర్ - హసన్‌పర్తి

## కొత్త రైల్వేలేన్‌కు అనుమతి ఇవ్వండి

- ఉప్పల్ రైల్వే స్టేషన్‌ను అప్ గ్రేడ్ చేయండి
- జమ్మికుంటలో దక్షిణ్ ఎక్స్ ప్రెస్ ఆగేలా ఆదేశించండి
- రైల్వే మంత్రికి కేంద్ర మంత్రి బండి సంజయ్ లేఖ

**న్యూ ఢిల్లీ :** కరీంనగర్ – హసన్ పర్తి కొత్త రైల్వే లేన్ ప్రాజెక్టు పూర్తి నివేదిక (డీపీఆర్) సిద్ధమైనందున నిర్మాణ పనులకు అనుమతి ఇవ్వాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు. బుధవారం ఢిల్లీలో అశ్వినీ వైష్ణవ్ ను కలిసిన బండి సంజయ్ ఈ మేరకు లేఖను అందజేశారు. కరీంనగర్ నుండి హసన్ పర్తి వరకు 61.8 కి.మీల మేరకు నిర్మించే కొత్త రైల్వే లేన్ కు రూ.1415 కోట్లు వ్యయం అవుతుందని, ఈ మేరకు డీపీఆర్ కూడా సిద్ధమైందని తెలిపారు. రైల్వే బోర్డులో ఈ అంశం పెండింగ్ లో ఉందని, తక్షణమే ఆమోదం తెలపాలని కోరారు. ఉప్పల్ రైల్వే స్టేషన్ ను అప్ గ్రేడ్ చేయాలని, జమ్మికుంట స్టేషన్ వద్ద దక్షిణ ఎక్స్ ప్రెస్ రైలు ఆగేలా అధికారులను ఆదేశించాలని కోరారు.




# తెలంగాణ యంగెస్ట్ స్టేట్

- ఫ్యూచర్ స్టేట్‌గా అభివృద్ధి చేస్తున్నాం
- వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం
- దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక భూమిక
- రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలి
- రాష్ట్రాల పన్నుల వాటాను 41 నుంచి 50శాతానికి పెంచాలి
- 16వ ఆర్థిక సంఘం భేటీలో సీఎం రేవంత్ సూచన

**హైదరాబాద్, సెప్టెంబర్ 10 :**

దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్అని.. మా రాష్ట్రాన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలుస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన 16వ ఆర్థిక సంఘం సమావేశంలో రేవంత్ మాట్లాడుతూ.. దేశంలోనే తెలంగాణ వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని పేర్కొన్నారు. మన దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ... ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని అన్నారు. భారీ రుణ భారం తెలంగాణకు సవాల్‌గా మారిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణ భారం రూ.6.85 లక్షల కోట్లకు చేరుకుందన్నారు. ఇందులో బడ్జెట్ రుణాలతో పాటు ఆఫ్-బడ్జెట్ రుణాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

మిగతా 2 లో

## నిబంధనల మేరకే గాంధీ నియామకం



- స్పీకర్ నిర్ణయాన్ని తప్పు పట్టలేం
- బిఆర్ఎస్ నేతల్లో విభేదాలకు తాము స్పందించం
- శాసనసభా వ్యవహారాశాఖ మంత్రి శ్రీధర్ బాబు

2 లో..

## రుణాలను రీ-స్ట్రక్చరింగ్ చేయాలి



- పన్నుల వాటాను 41 50 శాతానికి పెంచాలి
- గత ప్రభుత్వం అప్పులతో వడ్డీల భారం
- ఆర్థిక సంఘానికి నివేదించినట్లు భట్టి వెల్లడి

2 లో..

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేం



వర్ధంతి సందర్భంగా కేసీఆర్ నివాళి

2 లో..

## సకలజనుల సర్వే ఏమయ్యింది

కేసీఆర్‌ను నిలదీసిన వీహెచ్



2 లో..




## గతేడాది మాదిరే నిమజ్జనాలు

- నిమజ్జనం చేయకుండ నిరోధించాలని పిటిషన్
- పిటిషన్ తిరస్కరించిన హైకోర్టు
- హుస్సేన్ సాగర్ చుట్టూ కంచె
- నిమజ్జనాలపై తొలగని సందిగ్ధత

2 లో..

## పెంటపల్లిలో ఒక్కరికీ రుణమాఫీ కాలేదు



- ఇది పచ్చిమోసం కాకపోతే ఇంకేంటని ప్రశ్న
- రైతులను నిండా ముంచిన రేవంత్‌రెడ్డి
- ఎందుకు రుణమాఫీ కాలేదో సమాధానం చెప్పాలి
- ఎక్స్ వేదికగా కేటీఆర్ డిమాండ్

3 లో..




## యూట్యూబ్ ఛానెళ్లపై రేవంత్ అసహనం అందుకే

### మోసాలు ఎండగడుతున్నందుకే అక్కసు

### మండిపడ్డ ఎమ్మెల్యే హరీష్ రావు

**మహబూబ్‌నగర్,సెప్టెంబర్10 :** ప్రభుత్వం మోసాలను ఎండగడుతున్నందుకే యూట్యూబ్ చానెళ్లపై సీఎం రేవంత్ రెడ్డి అక్కసు వెళ్లగక్కుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి యూట్యూబ్ చానెళ్లను తక్కువ చేసి మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు హరీశ్‌రావు తెలిపారు. జడ్చర్లలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. యుూట్యూబ్ ఛానెళ్లను తక్కువ చేసి మాట్లాడటం విడ్డూరం.. వారిని నమ్ముకొని అధికారంలోకి వచ్చి ఇప్పుడు విమర్శలు చేస్తున్నవు. ఇప్పుడు మీ అక్రమాలను, మాట తప్పిన తీరును,

మిగతా 3 లో

## అధికారికంగా విలీనోత్సవం జరపాలి

రేవంత్ సర్కార్‌కు నారాయణ హితవు

3 లో..



### సుపరిపాలన పోయి..

## బుల్‌డోజర్ పాలన వస్తోంది

- బలహీన వర్గాలపైనే మీ ప్రతాపమా రేవంతన్న
- బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆగ్రహం

3 లో..

## ఐలమ్మ స్ఫూర్తితో ప్రజాపోరాటాలు



- చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సభలో కూనంనేని

3 లో..

## నిబంధనలు తుంగలో తొక్కారు

- పిఎసి ఛైర్మన్ పదవి గాంధీకి ఎలా ఇస్తారు
- మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి నిలదీత

3 లో..



# ఎయిమ్స్‌లోనే సీతారాం ఏచూరి

## ఆరోగ్యం విషమంగానే ఉన్నట్లు పార్టీ వెల్లడి



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10 :** ఇటీవల ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో ఢిల్లీ ఎయిమ్స్‌లో చేరిన సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు పార్టీ మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఎయిమ్స్‌లో శ్వాసకోస ఇన్‌ఫెక్షన్‌కు చికిత్స తీసుకుంటున్నారు. ఆయన పరిస్థితి విషమంగా ఉందని వైద్యుల బృందం నిశితంగా పరిశీలిస్తోందని సీపీఎం పొలిట్ బ్యూరో ఓ ప్రకటనలో తెలిపింది. ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో ఆగస్టు 19న సీతారాం ఏచూరి ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరారు. అప్పటినుంచి అక్కడే చికిత్స తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన పరిస్థితి ఇబ్బందికరంగా మారడంతో వైద్యుల నిర్ణయం మేరకు వెంటిలేటర్ అమ ర్చారు. అనంతరం ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, చికిత్సకు ఆయన సానుకూలంగా స్పందిస్తున్నట్లు పార్టీ వెల్లడించిం ది. అయితే మళ్లీ ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించినట్లు పార్టీ వెల్లడించింది.



# దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, సెప్టెంబర్ 10 : దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్‌అని.. మా రాష్ట్రాన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలుస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన 16వ ఆర్థిక సంఘం సమావేశంలో రేవంత్ మాట్లాడుతూ.. దేశంలోనే తెలంగాణ వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని పేర్కొన్నారు. మన దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ... ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని అన్నారు. భారీ రుణ భారం తెలంగాణకు సవాల్‌గా మారిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణ భారం రూ.6.85 లక్షల కోట్లకు చేరుకుందన్నారు. ఇందులో బడ్జెట్ రుణాలతో పాటు ఆఫ్-బడ్జెట్ రుణాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పదేళ్లలో మౌలిక ప్రాజెక్టులకు నిధుల సమీకరణకు ప్రభుత్వం భారీగా అప్పులు తీసుకుందని పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగం రుణాన్ని తిరిగి చెల్లించడానికే వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రుణాలు, వడ్డీ చెల్లింపులు సక్రమంగా నిర్వహించకపోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రుణాల సమస్యను పరిష్కరించేందుకు మాకు తగిన సహాయం, మద్దతు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలని.. లేదా మాకు అదనపు ఆర్థిక సహాయాన్ని అందించాలని రేవంత్ పేర్కొన్నారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 41 శాతం నుంచి 50శాతానికి పెంచాలన్నారు. అన్ని రాష్ట్రాల తరపున ఈ డిమాండ్‌ను మీ ముందు ఉంచుతున్నామన్నారు. ఈ డిమాండ్ ను మీరు నెరవేర్చితే.. దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఎంచుకున్న లక్ష్య సాధనకు తాము సంపూర్ణంగా సహకరిస్తామన్నారు. తెలంగాణను తాము ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని రేవంత్ అన్నారు. తెలంగాణకు తగినంత సహాయం అందించాలని.. దేశాన్ని ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో మా వంతు బాధ్యతను నేరవేరుస్తామన్నారు. ఫిస్కల్ ఫెడరలిజాన్ని బలోపేతం చేయడంలో మీ మద్దతు కోరుతున్నామని తెలిపారు. తెలంగాణ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు మీ సిఫారసులు ఉపయోగపడతాయని మేం నమ్ముతున్నామని రేవంత్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి సహాయం అందించాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క 16వ ఆర్థిక సంఘాన్ని కోరారు. నేడు ప్రజా భవన్‌లో నిర్వహిస్తున్న 16వ ఫైనాన్స్ కమిషన్ సమావేశంలో భట్టి మాట్లాడుతూ.. పన్నుల నుంచి తెలంగాణకు వచ్చే ఆదాయం వాటాను 41శాతం నుంచి 50శాతానికి పెంచాలని కోరారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ రాష్ట్రానికి జీవరేఖ లాంటివని.. ఈ రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసాలు, అధిక భద్రతను కల్పిస్తాయన్నారు. కేంద్ర పథకాలను వినియోగించుకోవాలంటే తరచూ కఠినమైన నిబంధనలు విధిస్తున్నారన్నారు. ఫలితంగా కేంద్ర ప్రాయోజిక పథకాలను పొందడంలో రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయన్నారు. రాష్ట్రాలు తమ అవసరాలు కనుగుణంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను రూపొందించడానికి స్వయం ప్రతిపత్తిని అందించాలని భట్టి కోరారు. తెలంగాణ రాష్ట్రం కీలక దశలో ఉన్నదని... వేగంగా అడుగులు వేస్తోందన్నారు. గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 6.85 లక్షల కోట్లకు పైగా రుణపాఠంతో సతమతం అవుతున్నదన్నారు. సెస్‌లు, సర్ చార్జీల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలన్నారు. స్థూల పన్ను ఆదాయంలో రాష్ట్రాల వాటా తక్కువగా ఉన్నదని పేర్కొన్నారు. సంక్షేమ కార్యక్రమాలను బలోపేతం చేయడం మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అంతరాలను పరిష్కరించడానికి అవకాశం ఉందన్నారు. ఇది తెలంగాణ డిమాండ్ కాదని.. అన్ని రాష్ట్రాలకు సంబంధించినదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమని... చారిత్రిక కారణాల వల్ల అసమాన అభివృద్ధి ఇక్కడ ఉన్నదని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తలసరి ఆదాయం ఎక్కువ ఉన్నప్పటికీ సంపద, ఆదాయం మధ్య పెద్ద అంతరం ఉందని వెల్లడించారు. ఇలాంటి అసమానతల మూలంగానే రాష్ట్ర సాధన ఉద్యమం ప్రారంభమైందన్నారు. సమానతల పరిష్కారానికి మౌలిక సదుపాయాలు, సంక్షేమ రంగంపై గణనీయంగా ఖర్చు చేయాల్సి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.




# గతేడాది మాదిరే నిమజ్జనాలు

- నిమజ్జనం చేయకుండ నిరోధించాలని పిటిషన్
- పిటిషన్ తిరస్కరించిన హైకోర్టు
- హుస్సేన్ సాగర్ చుట్టూ కంచె
- నిమజ్జనాలపై తొలగని సందిగ్ధత

**హైదరాబాద్,సెప్టెంబర్ 10 :** హుస్సేన్ సాగర్ లో వినాయక నిమజ్జనానికి తెలంగాణ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏటా తరహాలోనే ఈసారి కూడా హుస్సేన్ సాగర్‌లో గణేశ్ నిమజ్జనాలను నిషేధించాలని మరోసారి హైకోర్టులో పిటిషన్ దాఖలైన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆ పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. దీంతో హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనాలకు ధర్మాసనం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పిటిషన్ విచారణ సందర్భంగా హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనాలు చేయవద్దని, నీరంతా కలుషితం అవుతోందని పిటిషనర్ వాదనలు వినిపించారు. నిమజ్జనాల విషయంలో గతేడాది హైకోర్టు ఇచ్చిన తీర్పునే ఈసారి కొనసాగించాలని కోర్టును అభ్యర్థించారు. అంతేకాకుండా ప్రస్తుతం కీలకంగా ఉన్న 'హైడ్రా'ను కూడా ఇందులో ప్రతివాదిగా చేర్చాలని విన్నవించారు. అయితే, పూర్తి వాదనలు విన్న తర్వాత ధర్మాసనం 'హైడ్రా'ను ప్రతివాదిగా చేర్చడానికి ఒప్పుకోలేదు. చివరి నిమిషంలో కోర్టు ధిక్కరణ పిటిషనర్ సరికాదని కోర్టు తప్పుబట్టింది. అలాగే ఆ పిటిషన్‌ను ధర్మాసనం తిరస్కరించింది. దీంతో హుస్సేన్ సాగర్‌లో వినాయక నిమజ్జనాలకు గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు అయింది. ఇదిలావుంటే హైదరాబాద్‌లో వినాయక నిమజ్జనం మరోసారి ఆంక్షల ఉచ్చులో చిక్కుకుంది. హుస్సేన్‌సాగర్‌లో వినాయక నిమజ్జానికి క్రేన్లు ఏర్పాటు చేశామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు వెనక్కి తగ్గింది. హుస్సేన్‌సాగర్‌లో ఇప్పుడు ఎటు చూసినా ఇనుప జాలీలు కనిపిస్తున్నాయి. నిమజ్జనాలకు అనుమతి లేదనే బ్యానర్లు వాటికి కట్టారు. హుస్సేన్ సాగర్‌లో గణేశ్ నిమజ్జనానికి అనుమతి లేదు.. హైకోర్టు ఆదేశాల ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్టు జిహెచ్‌ఎంసి కమిషనర్, హైదరాబాద్ పోలీసు కమిషనర్ పేర్లతో బ్యానర్లు కట్టారు. దీంతో హుస్సేన్ సాగర్లో గణేశ్ విగ్రహాల నిమజ్జనం జరుగుతుందా..? లేదా? అనే ఉత్కంఠ కొనసాగుతోంది. మరోవైపు హుస్సేన్‌సాగర్‌లో గణపతి విగ్రహాల నిమజ్జనాలకు అనుమతి ఇవ్వకుండా గతంలో ఉన్న ఆదేశాలు అమలు చేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌ను హైకోర్టు విచారించింది.. వినాయక నిమజ్జనం సందర్భంగా గతేడాది విగ్రహతయారీదారులు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పు ఇచ్చింది. హుస్సేన్ సాగర్ సహ, హైదరాబాద్‌లోని జలవనరుల్లో ఎక్కడా విగ్రహాలు నిమజ్జనం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. గతేడాది నిమజ్జానికి నాలుగు రోజుల ముందు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆ ఆదేశాలు ఈసారి అమల్లయ్యేలా చూడాలని పిటిషనర్ హైకోర్టును ఆశ్రయించారు.మరోవైపు హుస్సెన్ సాగర్‌లో నిమజ్జనంపై ఆంక్షల నేపథ్యంలో భాగ్యనగర ఉత్సవ కమిటీ సభ్యులు ఏం విధంగా స్పందిస్తారనేది కూడా ఆసక్తికరంగా మారింది.. వాస్తవానికి వినాయక విగ్రహాల నిమజ్జనం వేళ సుదూర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వివిధ రకాల విగ్రహాలతో ట్యాంక్‌బండ్ వద్దకు తరలివస్తారు? ప్రతి ఏడాది గణేశ్ నిమజ్జనం సమయానికి ఈ అంశం తెర మీదికి వస్తుంది. దీంతో హైకోర్టు సైతం ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించడం పరిపాటిగా మారింది. దానికి అనుగుణంగా బేబీ పాయింట్స్ ను ఏర్పాటు చేశామని, మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేయాలని ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు ప్రభుత్వం వివరణ ఇస్తోంది.



## తెలంగాణలో మూడు నెలల్లో బీసీ కులగణన

### పిటిషన్‌పై ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 10 :** తెలంగాణలో కులగణన విషయం హైకోర్టుకు చేరింది. కులగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ కోర్టులో పిటిషన్ వేశారు. ఈ రిట్ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలో బీసీసీ కుల గణన మూడు నెలల్లో చేపట్టాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. ఎర్ర సత్యనారాయణ రిట్ పిటిషన్ విచారించిన న్యాయస్థానం ఈ మేరకు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. సత్యనారాయణ తరఫున నాగుల శ్రీనివాస్ యాదవ్ వాదనలు వినిపించారు. పిటిషనర్ తరఫున వాదనలతో ఏకీభవించిన హైకోర్టు ప్రభుత్వానికి మూడు నెలల గడువు ఇచ్చింది. ఆ లోపు బీసీ గణన చేపట్టి నివేదిక సమర్పించాలని పేర్కొంది.

# నిబంధనల మేరకే గాంధీ నియామకం

- స్పీకర్ నిర్ణయాన్ని తప్ప పట్టలేం
- బిఆర్ఎస్ నేతల్లో విభేదాలకు తాము స్పందించం
- శాసనసభా వ్యవహారాశాఖ మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, సెప్టెంబర్ 10 :** పీఏసీ చైర్మన్‌గా అరికపూడి గాంధీ నియామకాన్ని శాసనసభా వ్యవహారాశాఖ మంత్రి శ్రీధర్ బాబు సమర్థించారు. శాసనసభ నియమాల ప్రకారమే పీఏసీ ఛైర్మన్‌ను స్పీకర్ నియమించారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సీఎల్పీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నేను భారాస ఎమ్మెల్యేను అని పీఏసీ ఛైర్మన్ అరికెపూడి గాంధీ చెప్పారు. భారాస నేతలతో పీఏసీ ఛైర్మన్‌కు అభిప్రాయభేదాలు ఉంటే మాకేం సంబంధం?. ప్రభుత్వాన్ని నడపాలని ప్రజలు మాకు తీర్పు ఇచ్చారని అన్నారు. ఫలితాల తర్వాత కూడా ఏదో జరుగుతుందని భారాస నేతలు కొన్ని రోజులు తిరిగారు. అంత తిరిగిన తర్వాత కూడా ప్రజలు మరోసారి తీర్పు ఇచ్చారు. భారాస వైఖరి మారలేదని చెప్పి.. లోక్‌సభ ఎన్నికల్లో జీరో తీర్పు ఇచ్చారు. జీరో ఎంపీ సీట్లు ఇచ్చినా కూడా ఆ పార్టీ వైఖరి మారలేదు. రాజ్యాంగ స్ఫూర్తి గురించి మాట్లాడే నైతిక హక్కు భారాసకు లేదు. ఇప్పటికైనా భారాస నేతలు వ్యవస్థలను గౌరవించాలని శ్రీధర్‌బాబు సూచించారు. ప్రతిపక్ష నాయకుడిని పీఏసీ చైర్మన్‌గా నియమించినట్టు అర్థం చేసుకుంటున్నామన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో, రూల్ బుక్ ప్రకారమే స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని భావిస్తున్నామన్నారు. స్పీకర్ నిర్ణయంలో తాము జోక్యం చేసుకోమన్నారు. స్పీకర్ విషయంలో కూడా అడ్డగోలుగా మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను బీఆర్ఎస్ ప్రభుత్వం కూల్చేసిందని వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం పీఏసీ చైర్మన్‌గా ఎవరిని నియమించిందో అందరికీ తెలుసన్నారు. తాను బీఆర్ఎస్ పార్టీ సభ్యుడిని అని గాంధీ చెప్పుకున్నారని.. తాను బీఆర్ఎస్ నాయకుడిని అని గాంధీ చెప్తుంటే కాదని బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నారన్నారు. ఆ పార్టీ నాయకుల మధ్య సఖ్యత లేకపోతే తాము ఏం చేస్తామన్నారు. పీఏసీ చైర్మన్‌కు ఆ పార్టీ నాయకులకు ఏమైనా సమస్యలు ఉన్నాయో తమకేం తెలుసని వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను సీఎంని కలిశా అని గాంధీ చెప్పారన్నారు. పొద్దున, మాధ్యాహ్నం తేడా లేకుండా మాట్లాడేది ఇద్దరే అని... కేటీఆర్, హరీష్ తప్ప ఆ పార్టీలో మాట్లాడే నాయకులే లేరా అని ప్రశ్నించారు. అసలు బీఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నించారు. ఆ పార్టీలో ఇద్దరు తప్పా నాయకులు ఎవరూ లేరా అని నిలదీశారు. ఎమ్మెల్యే పార్టీ మార్పుపై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై శ్రీధర్ బాబు స్పందిస్తూ.. 'కోర్టు పరిధిలో ఉన్న అంశాలని తాము మాట్లాడలేం కదా. కోర్టులను మేం తప్పకుండా గౌరవిస్తాం. ఏం చేయాలో హైకోర్టు చెప్పలేదు. నాలుగు వారాల్లో ప్రక్రియ మొదలు పెట్టాలని చెప్పింది. లెజిస్లేచరి వ్యవస్థలో న్యాయ వ్యవస్థ జోక్యం ఎంత వరకు ఉంటుంది అనే అంశంపై చర్చ జరుగుతోంది. 10 షెడ్యూల్ ప్రకారం ఇంత టైంలో నిర్ణయం జరగాలని చెప్పలేదని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. కాగా.. అసెంబ్లీ ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్‌గా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ నియమితులయ్యారు. ఆయనతో పాటు అంచనాల కమిటీకి కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డిని, ప్రభుత్వరంగ సంస్థల కమిటీకి షాద్‌నగర్ ఎమ్మెల్యే కె.శంకరయ్యను చైర్మన్‌లుగా అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ నియమించారు. తెలంగాణ శాసనసభ, శాసనమండలి బిజినెస్ రూల్స్ ప్రకారం ఈ మూడు కమిటీలకు ఎన్నికలు జరిగినట్లు అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచార్యులు వెల్లడించారు. ప్రతి కమిటీకి శాసనసభ నుంచి 9 మంది, శాసనమండలి నుంచి నలుగురు ఎన్నికైనట్లు పేర్కొన్నారు. పీఏసీకి ఎన్నికైన సభ్యుల నుంచి అరికెపూడి గాంధీని, అంచనాల కమిటీకి ఎన్నికైన సభ్యుల నుంచి నలమాద పద్మావతి రెడ్డిని, ప్రభుత్వరంగ సంస్థల కమిటీకి ఎన్నికైన సభ్యుల నుంచి కె.శంకరయ్యను ఆయా కమిటీలకు చైర్మన్లుగా స్పీకర్ ప్రసాద్‌కుమార్ నియమించినట్లు తెలుపుతూ సోమవారం బులెటిన్ విడుదల చేశారు.

# సకలజనుల సర్వే ఏమయ్యింది

## కేసీఆర్‌ను నిలదీసిన విహెచ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 10 :** కేసీఆర్ ప్రభుత్వం సకలజనుల సర్వే చేసింది..కానీ ఇప్పటివరకు ఆ రిపోర్ట్ ఎందుకు బయట పెట్టలేదని మాజీ ఎంపీ వి.హనుమంతరావు ప్రశ్నించారు. సకలజనుల రిపోర్ట్ ఎక్కడకి పోయిందని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌లను నిలదీశారు. మంగళవారం గాంధీభన్‌లో వి.హనుమంతరావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... బీసీ కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలని వి.హనుమంతరావు కోరారు. మూడు నెలల లోపుల కులగణన రిపోర్ట్ ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పిందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన బిల్లుని తెలంగాణ అసెంబ్లీలో పెట్టారని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పాదయాత్ర చేసి.. బీసీ కులగణన చేయాలని చెప్పారని వి.హనుమంతరావు అన్నారు. సకలజనుల రిపోర్ట్‌ని కేసీఆర్ తెలంగాణ ఛీఫ్ సెక్రటరీకి ఇవ్వాలని వి.హనుమంతరావు డిమాండ్ చేశారు. సకలజనుల రిపోర్ట్ ఇస్తే బీసీ కులగణనకి ఊయోగ పడుతుందని అన్నారు. బీసీ కమిషన్ కూడా రాష్ట్రానికి వచ్చిందని తెలిపారు. 90శాతం ఉన్న ప్రజలకి అన్యాయం జరుగుతుందని రాహుల్ గాంధీ చెప్పారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రూ. 150 కోట్లు విడుదల చేస్తే రెండు నెలల్లోనే బీసీ కులగణన రిపోర్ట్ వస్తుందని వి.హనుమంతరావు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే కులగణన ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్, కేటీఆర్‌కి చిత్తశుద్ధి ఉంటే సకలజనుల రిపోర్ట్ బయట పెట్టాలని అడిగారు. బీసీ కులగణన పూర్తి అయ్యాక సర్పంచ్ ఎన్నికలు వస్తే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని వి.హనుమంతరావు పేర్కొన్నారు.

# లోన్ యాప్ వేధింపులకు మరోకరు బలి

**హైదరాబాద్, సెప్టెంబర్10 :** లోన్‌యాప్ నిర్వాహకుల వేధింపులకు ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తీవ్ర కలకలం రేపింది. లోన్ యాప్ వేధింపులు తాళలేక సుచిత్ర నివాసి వినోద్ ఇంట్లో ఉరి వేసుకొని మృతి చెందాడు. వరంగల్‌కు చెందిన వినోద్ తన భార్యాపిల్లలతో కలిసి.. హైదరాబాద్‌లోని సుచిత్ర ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. ఇటీవల అతను లోన్ యాప్‌లో కొంత రుణం తీసుకున్నాడు.తండ్రి అనారోగ్యం పాలవడంతో వైద్యం కోసం లోన్ యాప్‌లో తన భార్య ఫోటో పెట్టి కొంత మొత్తం లోన్ తీసుకున్నాడు. తొలుత బాగానే రుణం చెల్లించేవాడు. ఆ తరువాత ఆర్థిక ఇబ్బందుల కారణంగా రుణం చెల్లింపులో కాస్త జాప్యం జరిగింది. ఈ మధ్య సకాలంలో చెల్లింపులు చేయలేకపోవడంతో రుణ యాప్ వేధింపులు ప్రారంభించింది. దీంతో లోన్ యాప్ నిర్వాహకులు దారుణానికి పాల్పడ్డారు. వినోద్‌ను అతని భార్య ఫోటోలను మార్ఫింగ్ చేసి.. వారి బంధువులు, స్నేహితులకు పంపిస్తామంటూ బెదిరింపులకు దిగారు. దీంతో భయపడిన వినోద్ నానా తంటాలు పడి.. ఎట్టకేలకు రుణం మొత్తం చెల్లించాడు. అయినా ఇంకా చెల్లించాలంటూ రుణ యాప్ నుంచి వేధింపులు ఎక్కువయ్యాయి. మొత్తంగా అప్పు చేసి మరీ 2 లక్షల రూపాయలకు పైగా చెల్లించాడు. అయినా లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులు తగ్గలేదు. పైగా అన్నంత పనీ చేశారు. వినోద్ భార్య ఫోటోలు మార్ఫింగ్ చేసి అతని బంధువులు, స్నేహితులకు పంపించారు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన వినోద్.. భార్యాపిల్లలను ఆదివారం తన తమ్ముడి ఇంటికి పంపించాడు. అనంతరం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సాయంత్రం ఇంటికి వచ్చిన భార్యకు వినోద్ విగతజీవిగా కనిపించాడు. గత్యంతరం లేని పరిస్థితుల్లో తీవ్ర మనస్థాపంతో వినోద్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వెంటనే ఆమె పోలీసులకు సమాచారం అందించింది. వారం రోజుల క్రితం జీడిమెట్ల కు చెందిన బానుప్రకాష్ అనే విద్యార్థి.. లోన్ యాప్ వేధింపులు భరించలేక ఫాక్స్ సాగర్ లేక్ లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేం

## వర్ధంతి సందర్భంగా కేసీఆర్ నివాళి

**హైదరాబాద్, సెప్టెంబర్ 10:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె పోరాట స్ఫూర్తిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి ఐలమ్మ ప్రతీకగా నిలిచారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం సాగిన ఉద్యమంలో వారి పోరాట స్ఫూర్తి ఇమిడివున్నదని తెలిపారు. ప్రజావ్యతిరేక పాలనపై ధిక్కారాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతిఘటనా తత్వం ఎల్లవేళలా ఆదర్శమని కేసీఆర్ చెప్పారు. ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగించేదిశగా ఆమె జయంతిని తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా అధికారికంగా నిర్వహించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని హరీశ్ రావు అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులర్పించారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి అని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ త్యాగాలకు గుర్తుగా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించి అమలు చేసింది. భావితరాలకు ఆ మహనీయురాలి చరిత్ర తెలువాలని పాఠ్యాంశంగా పెట్టి గౌరవించిందని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

ఉద్యమ కెరటం
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
బుధవారం
11 సెప్టెంబర్ 2024


# పెంటపల్లిలో ఒక్కరికీ రుణమాఫీ కాలేదు

### ఎక్స్ వేదికగా కేటీఆర్ పోస్ట్

**హైదరాబాద్, సెప్టెంబర్ 10 :** స్వాతంత్ర్య భారతదేశంలోనే రైతు రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ అతి పెద్ద మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రజలకు మాయమాటలు చెప్పి రైతులను నిండా ముంచారని కేటీఆర్ మండిపడ్డారు. ఇందుకు ఉదాహరణెలి నాగర్ కర్నూల్ జిల్లా పెంటవెల్లి గ్రామమని ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. పెంటవెల్లిలో 499మంది రైతులు ఉండగా.. ఏ ఒక్కరికీ రుణమాఫీ కాకపోవటం దారుణమంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే కేటీఆర్ ట్విటర్‌లో నిప్పులు చెరిగారు. రుణమాఫీ పూర్తిచేశామని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రివి బూటకపు మాటలని చెప్పడానికి ఈ గ్రామమే సజీవ సాక్ష్యమని చెప్పుకొచ్చారు. అంత మంది రైతులు ఉన్న పెంటవెల్లిలో ఒక్కరంటే ఒక్కరికీ మాఫీ కాకపోవడం పచ్చి మోసం కాక మరేమిటంటూ ప్రశ్నలు సంధించారు. గత డిసెంబర్ నుంచి ఈ ఏడాది ఆగస్టు 15 దాకా డెడ్ లైన్లు పెట్టుకుంటూ వచ్చిన సీఎం ఈ గ్రామ రైతులకు ఎందుకు మాఫీ కాలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పావుశాతం కూడా రుణమాఫీ చేయకుండా వందశాతం అయిపోయినట్టు సీఎం ఫోజులు కొడుతున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే పెంట్లవెల్లి రైతులకు రుణమాఫీ చేసి నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఈ మేరకు పెంటవెల్లి గ్రామ రైతులు రుణమాఫీ కాలేదంటూ నిరసన తెలుపుతున్న వార్తాపత్రిక క్లిప్‌ను ట్వీట్‌కు కేటీఆర్ జతచేశారు.

# రుణాలను రీ-స్ట్రక్చరింగ్ చేయాలి

● పన్నుల వాటాను 41 50 శాతానికి పెంచాలి ● గత ప్రభుత్వం అప్పలతో వడ్డీల భారం ● ఆర్థిక సంఘానికి నివేదించినట్లు భట్టి వెల్లడి

**హైదరాబాద్,సెప్టెంబర్10:** రాష్ట్రానికి భారంగా మారిన రుణాలను రీ-స్టక్చ్రరింగ్ చేయాలని 16వ ఆర్థిక సంఘాన్ని కోరినట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంఘానికి చేసిన విజ్ఞప్తులను ఆయన వెల్లడించారు. కేంద్ర పన్నుల నుంచి రాష్ట్రాలకు వచ్చే ఆదాయం వాటాను 41 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని విన్నవించినట్లు తెలిపారు. కేంద్ర పథకాలను వినియోగించు కోవాలంటే.. కఠినమైన నిబంధనలు విధిస్తున్నారని, ఫలితంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని భట్టి పేర్కొన్నారు. రాష్ట్రాలు తమ అవసరాలకు అనుగుణంగా కేంద్ర ప్రాయోజిత పథకాలు వినియోగించు కునేలా స్వయం ప్రతిపత్తి కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ ఆర్థిక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వెంటనే సహాయం అందజేయాలని మల్లు భట్టి విక్రమార్క కోరారు. పన్నుల నుంచి రాష్ట్రానికి వచ్చే ఆదాయం వాటాను 41 శాతానికి నుంచి 50 శాతానికి కేంద్రం పెంచాలని అడిగారు. ప్రజా భవన్‌లో 16వ ఆర్థిక సంఘం సమావేశం మంగళవారం జరిగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల జీతాలకంటే మిత్తీలకే ఎక్కువ వెచ్చించాల్సి వస్తోందన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ రాష్ట్రానికి జీవరేఖ లాంటివని మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసాలు,



అధిక భద్రతను కల్పిస్తాయని వివరించారు. కేంద్ర పథకాలను వినియోగించుకోవాలంటే తరచూ రాష్ట్రాలకు కఠినమైన నిబంధనలు విధిస్తున్నారని అన్నారు. ఫలితంగా కేంద్ర ప్రయోజిత పథకాలను పొందడంలో రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రాలు తమ అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలను రూపొందించడానికి స్వయం ప్రతిపత్తిని కేంద్ర ప్రభుత్వం అందించాలని మంత్రి మల్లు భట్టి విక్రమార్క కోరారు. తెలంగాణ కీలక దశలో ఉందని.. ఆర్థికంగా, వేగంగా అడుగులు వేస్తోందని అన్నారు. గత ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి రూ. 6.85 లక్షల కోట్లకు పైగా రుణభారంతో రాష్ట్రం సతమతం అవుతోందని మంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. సెస్‌లు, సర్‌చార్జీల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థూల పన్ను ఆదాయంలో రాష్ట్రాల వాటా తక్కువగా ఉందని చెప్పారు. సంక్షేమ పథకాలను బలోపేతం చేయడం కోసం మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అంతరాలను పరిష్కరించడానికి అవకాశం ఉందని చెప్పారు. ఇది తెలంగాణ డిమాండ్ కాదని.. అన్ని రాష్ట్రాలకు సంబంధించినదని మంత్రి మల్లు భట్టి విక్రమార్క వివరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం. చారిత్రక కారణాలవల్ల అసమాన అభివృద్ధి ఇ క్కడ ఉందని చెప్పారు రాష్ట్రానికి. తలసరి ఆదాయం ఎక్కువ ఉన్నప్పటికీ సంపద, ఆదాయంలో భారీ తేడా ఉందని అన్నారు. ఇలాంటి అసమానతల మూలంగానే రాష్ట్ర సాధన ఉద్యమం ప్రారంభమైందని చెప్పారు. సమాన తలసరి ఆదాయం పరిష్కారానికి మౌలిక సదుపాయాలు, సంక్షేమ రంగంపై గణనీయంగా ఖర్చు చేయాల్సి ఉందని మంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే. కేశవరావు, షబ్బీర్ అలీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# 13న ఎర్త్ టు స్పేస్ కాల్


### మాట్లాడనున్న సునీతా విలియమ్స్



**వాషింగ్టన్, సెప్టెంబర్ 10 :** బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌక భూమిని చేరిన అనంతరం నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ మొదటిసారిగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడ నున్నారు. కాగా స్టార్‌లైనర్ స్పేస్ క్రాఫ్ట్‌లో సమస్య తలెత్తడంతో వారు అంతరిక్షంలో చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. సెప్టెంబర్ 13న ఎర్త్ టు స్పేస్ కాల్‌లో సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ మాట్లాడనున్నట్లు నాసా వర్గాలు వెల్లడించాయి. వారు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచే ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారని, ఇందు కోసం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో న్యూస్ కాన్ఫరెన్స్ ఏర్పాటుచేశారని పేర్కొన్నారు. ఈ మిషన్‌లో భాగంగా వారు ఎదుర్కొన్న సవాళ్లు, అనుభవాలను వ్యోమగాములు ప్రజలతో పంచుకుంటారని నాసా అధికారులు తెలిపారు. ఐఎస్ఎస్‌లో ఉన్న ప్రయోగశాలలో వారు చేస్తున్న శాస్త్రీయ పరిశోధనల గురించి వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బోయింగ్ క్రూ ఫ్లైట్ టెస్ట్‌లో భాగంగా నాసా ఈ ఏడాది జూన్‌లో ఈ ప్రయోగాత్మక పరీక్ష చేపట్టింది. 10 రోజుల మిషన్‌లో భాగంగా భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్‌మోర్ ఈ స్టార్‌లైనర్ వ్యోమనౌకలో జూన్ 5వ తేదీన అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న సంగతి తెలిసిందే. జూన్ 14న వీరిద్దరూ భూమికి తిరుగు పయనం కావాల్సిఉండగా.. స్టార్‌లైనర్ వ్యోమనౌకలోని థ్రస్టర్లలో లోపాలు తలెత్తటంతో పాటు హీలియం లీకేజీ కారణంగా సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. దీనిని సరిచేసే క్రమంలోనే వ్యోమగాముల తిరుగు ప్రయాణం ఆలస్యమవుతూ వచ్చింది. సాంకేతిక సమస్యను పరిష్కరించిన బోయింగ్.. వ్యోమగాములను తిరిగి భూమిపైకి తీసుకొచ్చేందుకు స్టార్‌లైనర్ సురక్షితమే అని చెప్పింది. కానీ, నాసా అందుకు అంగీకరించలేదు. దీంతో స్టార్‌లైనర్ న్యూ మెక్సికోలోని వైట్ శాండ్స్ స్పేస్ హార్బర్‌లో సురక్షితంగా కిందకు దిగింది.

# అధికారికంగా విలీనోత్సవం జరపాలి

### రేవంత్ సర్కార్‌కు నారాయణ హితవు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10 :** సెప్టెంబర్ 17 తెలంగాణ విలీన దినోత్సవం అధికారికంగా జరపాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్ చేశారు. విమోచనోత్సవాన్ని నిర్వహించడంలో భయ-ఎమెందుకని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మజ్లిస్ పార్టీకి భయపడి గత ప్రభుత్వం విలీన దినోత్సవం జరపలేదన్నారు. ఈ పరంపరను బ్రేక్ చేసి, సీఎం రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విలీన దినోత్సవం అధికారికంగా జరపాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో భారీ వరదల వల్ల ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. ఏపీలో డబుల్ ఇంజన్ సర్కారు ఎలాగో ఉంది వారికి కేంద్రం జాతీయ విపత్తుగా పేర్కొని నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం లేనప్పుడు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు విడుదల చేయాలన్నారు. సత్యవేడు ఎమ్మెల్యే వ్యవహారంపై న్యాయవ్యవస్థ సుమోటోగా కేసు విచారణ జరపాలన్నారు. వారి వెనుక ఎవరున్నారని దానిపై విచారణ చేపట్టాలని అన్నారు. అలాగే సీతారాం ఏచూరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. వామపక్ష ఉద్యమానికి ఆయన ఒక సింబల్‌అ న్నారు. సీతారం ఏచూరి త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు నారాయణ పేర్కొన్నారు.

# యూట్యూబ్ ఛానెళ్లపై రేవంత్ అసహనం అందుకే

### మోసాలు ఎండగడుతున్నందుకే అక్కసు

### మండిపడ్డ ఎమ్మెల్యే హరీష్ రావు




**మహబూబ్‌నగర్,సెప్టెంబర్10 :** ప్రభుత్వం మోసాలను ఎండగడుతున్నందుకే యూట్యూబ్ చానెళ్లపై సీఎం రేవంత్ రెడ్డి అక్కసు వెళ్లగక్కుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి యూట్యూబ్ చానెళ్లను తక్కువ చేసి మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు హరీశ్‌రావు తెలిపారు. జడ్చర్లలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. య్యూట్యూబ్ ఛానెళ్లను తక్కువ చేసి మాట్లాడటం విడ్డూరం.. వారిని నమ్ముకొని అధికారంలోకి వచ్చి ఇప్పుడు విమర్శలు చేస్తున్నవు. ఇప్పుడు మీ అక్రమాలను, మాట తప్పిన తీరును, మీ మోసాలను ఎండగడుతుంటే.. యూట్యూబ్ చానెళ్లను తక్కువ చేసి మాట్లాడం చాలా విడ్డూరంగా ఉంది. రేవంత్ రెడ్డి అవసరానికి తగ్గట్టు ప్రవర్తిస్తున్నారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఓడ దాటెదాక ఓడ మల్లన్న ఓడ దాటినంక బోడి మల్లన్న అన్న చందంగా రేవంత్ తీరు ఉంది. ఈ యూట్యూబ్‌లను నమ్ముకునే గత ప్రభుత్వం మీద ఆరోపణలు చేశావు కదా..? గత ప్రభుత్వం మీద అబద్దాలు చెప్పించి అధికారంలోకి వచ్చావు కదా..? అవే యూట్యూబ్ చానెళ్లు నీ భండారాన్ని, నీ అక్రమాలను, నీ అవినీతిని, నీ డొల్ల తనాన్ని, నువ్వు మాట తప్పిన తీరును, ప్రజలకు చేసిన మోసాలను బయటపెడతుంటే ఇవాళ నీవు తట్టుకోలేకపోతున్నావు. తట్టుకోలేక నీ అక్కసును యూట్యూబ్ చానెళ్లను ఎండగడుతున్నావు. నీ గురించి ప్రజలకు అర్థమైపోయింది. బిడ్డా నిన్ను గద్దె దించడానికి ఈ రాష్ట్రంలోని యూట్యూబ్ ఛానళ్ళు ఒక్కటైతయి. నీ భండారాన్ని బయట పెడుతయి జాగ్రత్త అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు హెచ్చరించారు.

# నిబంధనలు తుంగలో తొక్కారు

● పిఎసి ఛైర్మన్ పదవి గాంధీకి ఎలా ఇస్తారు ● మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి నిలదీత



హైదరాబాద్,సెప్టెంబర్10(ఆర్ఎన్ఎ): ప్రజాపద్దుల కమిటీ పీఏసీ ఛైర్మన్ పదవి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఇవ్వడాన్ని బీఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఖండించారు. పీఏసీ ఛైర్మన్ పదవి ప్రతిపక్షానికి ఇచ్చే సంప్రదాయం అనాదిగా వస్తోందని ఆయన చెప్పారు. అలాంటిది బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేకు ఏ విధంగా ఇస్తారని వేముల ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ లోపాలను ప్రతిపక్షాలు ఎత్తి చూపకూడదనే దురుద్దేశంతోనే పదవిని గాంధీకి కట్టబెట్టినట్లు మాజీ మంత్రి ఆరోపించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ప్రజాపద్దుల కమిటీ ఛైర్మన్ పదవి ఇవ్వడం రాజకీయ దుమారం రేపుతోంది. ఇప్పటికే దీన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. తమ పార్టీ నుంచి ఫిరాయించిన ఎమ్మెల్యేకు ఎలా కేటాయిస్తారంటూ బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి వేముల నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..' పీఏసీ ఛైర్మన్ పదవి ప్రతిపక్షానికి ఇవ్వడం సంప్రదాయం. బీఆర్ఎస్ నుంచి ఫిరాయించి కాంగ్రెస్‌లో చేరిన అరికెపూడి గాంధీకి ఆ పదవి ఇవ్వడం దుర్మార్గం. ప్రభుత్వ లోపాలు ప్రజలకు తెలియకూడదనే ప్రతిపక్షానికి పదవి ఇవ్వలేదు. ఎన్నికల విధానంలో జరగాల్సిన పీఏసీ ఏర్పాటు సెలక్షన్ ప్రాసెస్‌లో జరిగింది. మా పార్టీ నేత హరీశ్ రావు నామినేషన్ వేస్తే తిరస్కరించారు. ఆ పదవి కోసం నాలుగు నామినేషన్లు వచ్చినా ఎన్నికలు ఎందుకు జరగలేదు. శాసనసభ సంప్రదాయాలు తుంగలో తొక్కారు. అరికెపూడి గాంధీ.. కాంగ్రెస్ కండువా కప్పుకున్న విషయం ప్రపంచమంతా చూసింది. ఆయన కాంగ్రెస్‌లో చేరిన వార్త అన్ని పత్రికల్లో వచ్చింది. పత్రికల్లో వచ్చినప్పుడు గాంధీ ఎందుకు ఖండించలేదు. పార్టీ మారిన నేతకు పీఏసీ ఇచ్చి అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యాన్ని కూని చేశారు. లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్‌ను పీఏసీ ఛైర్మన్‌గా నియమించారు. కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీలో ఒక రాజ్యాంగం తెలంగాణలో మరో రాజ్యాంగం ఉందా?. రాజ్యాంగాన్ని కాపాడుతానంటూ తిరుగుతున్న రాహుల్ గాంధీ దీనికి సమాధానం చెప్పాలని అన్నారు.. అనర్హత వేటు వేయాలని మేము ఇచ్చిన పిటిషన్ స్పీకర్ వద్ద పెండింగ్‌లో ఉంది. పెండింగ్‌లో ఉండగా ఆయనకు పదవి ఎలా ఇచ్చారు. నాకేంటి సిగ్గు అన్నట్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు ఉంది. పీఏసీలో హరీశ్ రావు ఉంటే మీకు భయమెందుకు?. గాంధీని అడ్డుపెట్టుకుని రేవంత్ రెడ్డి శిఖండి రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.

# ఐలమ్మ స్ఫూర్తితో ప్రజాపోరాటాలు

### చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సభలో కూనంనేని



**హైదరాబాద్,సెప్టెంబర్10(ఆర్ఎన్ఎ):** వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజాపోరాటాలు ఉధృతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపు నిచ్చారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని దొరలు, దేశ్‌ముఖ్‌లు, రజాకార్లను గడగడ లాడిరచిన ఐలమ్మ స్ఫూర్తితో ప్రజాపోరాటాలను కొనసాగించాలన్నారు. బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో మఖ్దూంభవన్‌లో ఐలమ్మ 39వ వర్ధంతి సభలో పాల్గొని ప్రసంగించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తికోసం కుల, మతాలకు అతీతంగా ప్రజలు సాగించిన తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి హిందూ, ముస్లిం ఐక్యతను దెబ్బతీసేందుకు బీజేపీ ప్రయత్ని స్తున్నదని విమర్శించారు. నిజాం ప్రభువు హైదరాబాద్ సంస్థానంలో రజాకార్లు, దొరలు, జాగిరిదార్లు, పేదలు, బడుగుబలహీనవర్గాలపై దాడులు చేస్తూ క్రూరంగా ప్రవర్తించి ప్రజలను ఘోసపెట్టారని ఈ పరిస్థితులలో విసునూరి రామచంద్రారెడ్డి ఆగడాలను, దౌర్జన్యాలను ఎదురించిన వీరనారి కమ్యూనిస్టు ఐలమ్మ సాయుధ పోరాటాన్ని నడిపిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని ప్రభుత్వం గుర్తించి అధికారికంగా ఉత్సవాలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాటి తరం ఐలమ్మ త్యాగాలు, తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నేటి తరాలకు తెలియజేయడానికి పాఠ్యపుస్తకాలలో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన పోయి.. బుల్‌డోజర్ పాలన వస్తోంది

బలహీన వర్గాలపైనే మీ ప్రతాపమా రేవంతన్న    బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆగ్రహం



**హైదరాబాద్,సెప్టెంబర్10 :** బడుగు, బలహీన వర్గాలకు సుపరిపాలన అందించాల్సింది పోయి.. వారి జీవితాలపైకి బుల్డోజర్లను పంపుతున్నారని రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదల జీవితాలతో చెలగాట మాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆర్ఎస్పీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాయకష్టం చేసి, పస్తులుండి సంపాదించుకున్న ఆస్తిని నేలపాలు చేసిన రేవంత్ రెడ్డిపై ఆర్ఎస్పీ నిప్పులు చెరిగారు. నాడు వేదాలు వల్లించినందుకు మా నాలుకలను కోశారు.. శ్లోకాలను విన్నందుకు మా చెవుల్లో సీసం పోశారు.. తపస్సు చేసినందుకు మా శంభూకుడి తల నరికారు.. విశ్వాంతరాలను శోధించాలనుకొన్న మా రోహిత్ వేములను ఉరి వేశారు.. గుర్రాలనెక్కినందుకు, మీసాలు పెంచినందుకు రాళ్లతో కొట్టి చంపారు.. చదువుకుందామని గురుకులాలకొస్తే మా మట్టి దేహాల నుండి వాసనొస్తుందని ద్వేషిస్తారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. నేడు.. పొట్టచేతబట్టుకొని పట్నమెుచ్చి పస్తులుండి, పిల్లలను చదివించుకుందమంటే మా గుడిసెలను కూలగొట్టి చివరికి మా బిడ్డల పుస్తకాలను కూడా ధ్వంసం చేస్తున్నరు అని ఆర్ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. నేటి ఇందిరమ్మ రాజ్యంలో.. జ్ఞానం నశించాలి.. అజ్ఞానం వర్ధిల్లాలి.. అమరులు ఒక కల.. తెలంగాణ ఒక వధ్యశిల.. ప్రజలు రోడ్లమీదనే బతకాలి.. హైడ్రా మాత్రం బాగా బతకాలి.. బంగళాల్లో సేదదీరుతున్న రేవంతన్న భట్టన్నలు మాత్రం వర్ధిల్లాలి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. చివరగా ప్రతీకార పాలన జిందాబాద్ అంటూ తన ట్వీట్‌ను ఆర్ఎస్పీ ముగించారు.

ఉద్యమ కెరటం
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM
4
బుధవారం
11 సెప్టెంబర్ 2024

# కొండారెడ్డిపల్లికి సౌర వెలుగులు

**సోలార్ విద్యుత్ ఉత్పత్తికి సంకల్పం**

**సీఎం రేవంత్ ఆదేశాలతో అధికారుల సర్వే**

**హైదరాబాద్, సెప్టెంబర్ 10 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంతూరు కొండారెడ్డిపల్లిని రాష్ట్రంలోనే పూర్తిస్థాయి సోలరైజ్డ్ గ్రామంగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో కొండారెడ్డిపల్లి గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్‌గా చేయుటకు అధికారులు పక్రియ ప్రారంభించారు. టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్, ఎండీ ముషారఫ్ ఫరూఖీ, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్, రెడ్కో వీసీ, ఎండీ అనిల, సంస్థ డైరెక్టర్ కె రాములు, ఇతర శాఖల ముఖ్య అధికారులు.. మంగళవారం కొండారెడ్డిపల్లి గ్రామంలో పర్యటించారు. గ్రామస్తులు, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులతో అధికారులు మాట్లాడి, ఈ పైలట్ ప్రాజెక్టు వివరాలు తెలిపారు. కొండారెడ్డిపల్లిలో దాదాపు 499 గృహ వినియోగదారులు, 66 వాణిజ్య వినియోగదారులు, 867 వ్యవసాయ వినియోగదారులు, ఇతర కేటగిరిలతో కలుపుకుని మొత్తం 1451 వినియోగదారులు ఉన్నారు. ఈ మోడల్ ప్రాజెక్ట్ అమలు చేసేందుకు మంగళవారం నుంచి ఇంటింటి సర్వే చేయడం ప్రారంభించారు. ఈ సర్వే ద్వారా గ్రామానికి అవసరమైన సౌర విద్యుత్ కెపాసిటీని అంచనా వేసి డీపీఆర్ తయారు చేసి, ఇతర పక్రియలను ప్రారంభించనున్నారు.



# మల్లమ్మకు మంచిరోజులు వచ్చాయి

- బాత్‌రూమ్ నివాసం నుంచి విముక్తి
- ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆదేశించిన సీఎం

**హైదరాబాద్, సెప్టెంబర్10:** పరిగి మండలం చిగురాల్‌పల్లిలో ఎరోళ్ళ మల్లమ్మ అనే వృద్ధురాలి దీన గాథపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. వృద్ధురాలికి ఇల్లు నిర్మించి ఇవ్వాలంటూ సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వృద్ధురాలు 8ఏళ్లుగా బాత్ రూమ్‌లో నివసిస్తున్న విషయాన్ని తెలుసుకుని వెంటనే స్పందించారు. గంటల వ్యవధిలోనే స్పందించిన సీఎం రేవంత్ బాధితురాలి పరిస్థితిపై చలించిపోయి.. సాయం చేశారు. స్థానిక అధికారులు వెంటనే ఆమెను కలవాలంటూ ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఇల్లు కూడా మంజూరు చేసేలా తక్షణమే చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను ఆదేశించారు. పరిగి మండలం చిగురాల్‌పల్లిలో ఎరోళ్ళ మల్లమ్మ అనే వృద్ధురాలు నివసిస్తోంది. ఆమెకు ఉండేందుకు ఇల్లు లేక స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా మంజూరైన మరుగుదొడ్డిలో నివాసం ఉంటోంది. 20ఏళ్ల క్రితమే భర్త చనిపోగా నానా కష్టాలు పడి ఇద్దరు కూతుళ్ల పెళ్లిళ్లు చేసింది. శిథిలావస్థలో ఉన్న ఈమె చిన్న ఇల్లు భారీ వర్షాలకు 15 ఏళ్ల క్రితమే కూలిపోయింది. ఆ తర్వాత చిన్న గుడిసెలో నివాసం ఉంది. కాలక్రమేణా అది కూలడంతో మరుగుదొడ్డినే ఇల్లుగా మార్చుకుంది మల్లమ్మ. దురదృష్టవశాత్తు అనుకోకుండా మల్లమ్మ కూతురు భర్త చనిపోయాడు. దాంతో కూతురు, ముగ్గురు పిల్లలతో కలిసి మల్లమ్మ అదే బాత్రూంలో ఉంది. కొద్దిరోజుల తర్వాత బతుకు జీవనం భారంగా మారి.. మల్లమ్మ కూతురు పొట్టకూటి కోసం పిల్లలతో పాటు హైదరాబాద్ వలస వెళ్లింది. కానీ.. 8 ఏళ్లుగా మరుగుదొడ్డిలోనే నివాసం ఉంటోంది. మల్లమ్మ వైపు ఏ ప్రభుత్వం, ఏ ప్రజాప్రతినిధి కన్నెత్తి చూడలేదు. ఇప్పుడామె ఉంటోన్న మరుగుదొడ్డి కూడా శిథిలావస్థకు చేరింది. దాంతో ప్రభుత్వం స్పందించి తన బాధను తీర్చి.. ఇల్లు మంజూరు చేయాలని మల్లమ్మ కోరింది.

# దేశాభివృద్ధిలో సైబర్ సెక్యూరిటీ కీలక భూమిక

- సైబర్ నేరాలనిరోధానికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక
- ఐదేళ్లలో 5 వేల సైబర్ కమాండోలకు శిక్షణ
- సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ఆవిర్భావోత్సవంలో అమిత్ షా



న్యూఢిల్లీ,సెప్టెంబర్10(ఆర్ఎన్ఎ): దేశాభివృద్ధిలో సైబర్ సెక్యూరిటీ కీలక భూమిక పోషిస్తోందని, సైబర్ క్రైమ్‌ల నిరోధానికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తెలిపారు. సైబర్ నేరాలను నిరోధించేందుకు రాబోయే ఐదేళ్లలో 5 వేల సైబర్ కమాండోలకు శిక్షణ ద్వారా సిద్ధం చేసేందుకు కేంద్ర ఆలోస్తోందని చెప్పారు. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ తొలి ఆవిర్భావ దినోత్సవంలో అమిత్‌షా మంగళవారంనాడు మాట్లాడుతూ, సైబర్ బేస్డ్ డాటా రిజిస్ట్రీ ఏర్పాటు, సైజర్ క్రైమ్ సమాచారం షేర్ చేసేందుకు ఒక పోర్టల్, అనుమానితులు భవిష్యత్ నేరాలకు పాల్పడకుండా నిరోధించేందుకు నేషనల్ రిజిస్ట్రీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ నేరాలకు ఎల్లలు లేవని, సైబర్ సెక్యూరిటీ లేకుండా జాతీయ భద్రత అసాధ్యమని స్పష్టం చేశారు. ప్రధాన బ్యాంకులు, ÷నాన్షియల్ ఇంటర్మేడియేటరీస్, పేమెంట్ అగ్రిగేటర్లు, టెలికాం సర్వీస్ ప్రొవైడర్లు, ఐడీ ఇంటర్మేడియేటరీస్, కేంద్ర, రాష్ట్ర లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల ప్రతినిధులతో సైబర్ ఫ్రాడ్ మిటిగేషన్ సెంటర్ (సీఎఫ్ఎంఎస్)ను ఏర్పాటు చేస్తామని అమిత్‌షా ప్రకటించారు. ఈ ఏజెన్సీలు ఆన్‌లైన్ ఆర్థిక నేరాలను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు కలిసికట్టుగా తక్షణ చర్యలకు దిగుతాయన్నారు. లా ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో 'సహకార సమాఖ్య'కు ఒక ఉదాహరణగా సీఎఫ్ఎంసీ సేవలందిస్తుందన్నారు. మేవాత్, జామ్‌తాఢా, అహ్మదాబాద్, హైదరాబాద్, ఛండీగఢ్, విశాఖపట్నం, గౌహతిలలో ఏర్పాటు చేసిన ఏడు జాయింట్ సైబర్ కోఆర్డినేషన్ టీమ్‌లు మంచి ఫలితాలను ఇస్తున్నట్టు అమిత్‌షా చెప్పారు. 'సైబర్ కమాండోస్' ప్రోగ్రాం కింద రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, సీబీఐ వంటి సెంట్రల్ పోలీస్ ఆర్గనైజేషన్లకు చెందిన సుశిక్షితులతో ప్రత్యేక వింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. సైబర్ సెక్యూరిటీకి ఎదురవుతున్న ముప్పును ఈ టీమ్ సమర్ధవంతగా ఎదుర్కొంటుందన్నారు. డిజిటల్ స్పేస్‌ను సురక్షితంగా ఉంచడంలో రాష్ట్రాలు, కేంద్ర సంస్థలకు ట్రైన్డ్ సైబర్ కమాండోలు సహకరిస్తారని చెప్పారు. ప్రపంచంలో జరిగే లావాదేవీల్లో 46 శాతం ఇండియాలోనే జరుగుతున్నందున సైబర్ ప్రపంచాన్ని సురక్షితంగా మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు.

# వాయుసేనలో లైంగిక వేధింపుల కేసు

**వింగ్ కమాండర్ అత్యాచారంపై ఫిర్యాదు**

**శ్రీనగర్,సెప్టెంబర్10 :** భారత వాయుసేనలో లైంగిక వేధింపుల కేసు వెలుగుచూసింది. జమ్మూకశ్మీర్‌లోని ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌కు చెందిన వింగ్ కమాండర్ తనపై అత్యాచారం, లైంగిక వేధింపులకు పాల్పడినట్టు ఆరోపిస్తూ జమ్మూకశ్మీర్‌లోనే విధులు నిర్వహిస్తున్న మహిళా అధికారి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు బుద్గావ్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ ఇద్దరు ఆఫీసర్లను శ్రీనగర్‌కు చెందిన వారుగా గుర్తించారు. వింగ్ కమాండర్ గత రెండేళ్లుగా తనను వేధిస్తూ లైంగిక దాడులు జరుపుతున్నట్టు పోలీసు ఫిర్యాదులో బాధితురాలు పేర్కొంది. 2023 డిసెంబర్ 31న ఆఫీసర్స్ మెస్‌లో కొత్త సంవత్సరం పార్టీ జరిగిందని, గిఫ్ట్ అందిందా అని ప్రశ్నించిన తన సీనియర్ అధికారి ఆ గిఫ్టులు తన గదిలో ఉన్నాయంటూ అక్కడికి తీసుకువెళ్లి తనపై లైంగిక దాడి జరిపినట్టు తెలిపింది. ఆయన కుటుంబ సభ్యుల గురించి అడిగినప్పుడు వాళ్లు ఎక్కడో ఉన్నారంటూ సమాధానమిచ్చారని పేర్కొంది. అసహజ శృంగారం జరపాలంటూ బలవంతం చేస్తున్నాడని కూడా తెలిపింది. కాగా, ఈ కేసు గురించి తమ దృష్టికి వచ్చిందని, బుద్గాం లోకల్ పోలీసులకు తాము సహకరిస్తున్నామని ఐఏఎఫ్ తెలిపింది. ఇంటర్నల్ ఎంక్వయిరీకి కూడా ఐఏఎఫ్ ఆదేశించింది.

# మణిపూర్‌లో మరోమారు ఆందోళన

- ఇంటర్‌నెట్‌ను నిలిపివేసిన అధికారులు



**ఇంఫాల్, సెప్టెంబర్ 10 :** మణిపూర్‌లో డ్రోణులు, మిసైల్ దాడుల నేపథ్యంలో నిరసనలు, ఆందోళనలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అయిదు రోజుల పాటు ఇంటర్నెట్ సేవలను నిలిపి వేస్తున్నట్లు మణిపూర్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఆ రాష్ట్ర హోం మంత్రిత్వ శాఖ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ఇంటర్నెట్ సేవలు తిరిగి 16వ తేదీన పునరిద్ధరిస్తామని ఆ దేశాల్లో స్పష్టం చేసింది. ఇటీవల జరిగిన డ్రోణులు, మిసైల్ దాడుల వెనుక ఉన్న వారిని వెంటనే అరెస్ట్ చేయ్యాలని డిమాండ్ చేస్తూ.. సోమవారం మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లోని కైరావన్‌బంద్ మహిళా మార్కెట్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళనలో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. మణిపూర్ ప్రాదేశికతతోపాటు పరిపాలన సమగ్రతను కాపాడాలంటూ వారంతా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. డీజీపీతోపాటు రాష్ట్ర ప్రభుత్వ భద్రతా సలహాదారుని తొలగించాలని డిమాండ్ చేస్తూ.. మంగళవారం నిరసనకారులు ఆందోళన చేపట్టారు. అందులోభాగంగా వారంతా రాజ్‌భవన్ వైపు వెళ్లేందుకు యత్నించారు. దీంతో వారిని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద భద్రతా దళాలు నిలువరించాయి. ఆ క్రమంలో ఆందోళనకారులు, భద్రతా దళాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దాంతో ఆందోళనకారులపై భద్రత దళాలు టియర్ గ్యాస్ ప్రయోగించాయి. దాడులకు నిరసనగా మణిపూర్ యూనివర్శిటీ విద్యార్థులు సైతం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను దహనం చేశారు. విద్యార్థుల ఆందోళనలు, నిరసనల కారణంగా మధ్య తూర్పు, పశ్చిమ ఇంఫాల్ జిల్లాల్లో కర్ఫ్యూను పోలీసులు విధించారు. దాదాపు 16 నెలల క్రితం మణిపూర్‌లో రెండు తెగల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణల కారణంగా దాదాపు 200 మందికిపైగా ప్రజలు మరణించారు. అలాగే వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ఆ తర్వాత పరిస్థితి సద్దుమణిగిందని భావిస్తున్న తరుణంలో సెప్టెంబర్ 6వ తేదీన మళ్లీ డ్రోణులు, మిసైల్ దాడుల్లో చోటు చేసుకున్నాయి. ఈ సందర్భంగా చోటు చేసుకున్న హింసలో 8 మంది మరణించగా.. 12 మంది తీవ్రంగా గాయపడ్డారు.

# బీఆర్ఎస్ నీతి వాక్యాలు

- వారు మొదలు పెట్టిన పని గురించి వారే విమర్శలా
- దోచుకున్నది దాచుకోవడానికే కెటిఆర్ యూఎస్ టూర్
- మండిపడ్డ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్



**హైదరాబాద్, సెప్టెంబర్10:** బీఆర్ఎస్ చేస్తే సంసారం.. మేం చేస్తే వ్యభిచారమా..అంటూ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అంశంపై శాసన సభాపతి నిర్ణయం తీసుకోవాలంటూ హైకోర్ట్ ఆదేశించిన నేపథ్యంలో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేలు పార్టీ మారిన విషయంపై మాట్లాడుతూ.. నేను రూల్ ప్రకారమే ఎంపీగా పోటీచేశాను. బీఆర్ఎస్ వాళ్లు మాకు రూల్స్ చెప్తారా?. అనర్హత గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కి లేదు. ఫిరాయింపులకు శ్రీకారం చుట్టిందే కేసీఆర్ అని దానం నాగేందర్ మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వ హాయాంలో పీఏసీ ఛైర్మన్ బాధ్యతలు అక్బరుద్దీన్ ఒవైసీకి ఎందుకు ఇచ్చారని బీఆర్ఎస్‌ను దానం నాగేందర్ ప్రశ్నించారు. కేసీఆర్ హాయాంలో ప్రతిపక్షానికి డిప్యూటీ స్పీకర్ ఎందుకు ఇవ్వలేదని అన్నారు. స్పీకర్ నిర్ణయం తర్వాత మా నిర్ణయం మేం చెప్తాం. బీఆర్ఎస్ నాయకులు శునకానందం పొందుతున్నారు. సరైన సమయంలో ఏం చేయాలో మాకు తెలుసు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకున్న వాళ్లు ఇప్పుడు మాట్లాడుతున్నారా?. రాష్ట్ర ఖజానా దోచుకున్న వాళ్లు ఇప్పుడు ఏం అర్హత ఉందని మాట్లాడుతున్నారు?. వాళ్లపై వస్తున్న ఆరోపణలు తప్పించుకునేందుకు మాపై ఆరోపణలు చేస్తున్నారు. బీఆర్ఎస్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోంది. అనర్హతకి సంబంధించి ఎక్కడ మాట్లాడాలో అక్కడే మాట్లాడుతా. దోచుకున్న డబ్బు దాచుకోవడానికి కేటీఆర్ విదేశాలకు వెళ్లారు. బీఆర్ఎస్ పార్టీలో ఓడిన వాళ్లకి విశ్వాసం లేదు. గెలిచిన వాళ్లకి విశ్వాసం లేదు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఏం చేయాలో అర్థం కాక భయపడుతున్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఎవరు మిగలరు' అని దానం నాగేందర్ అన్నారు.

## బాసరలో అక్టోబర్ 3 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

**బాసర, సెప్టెంబర్ 10 :** బాసర సరస్వతీ అమ్మవారి సన్నిధిలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో అక్టోబర్ 3వ తేది నుంచి దసరా మహోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించారు. అక్టోబర్ 12వ తేది వరకు జరిగే ఉత్సవాల ఏర్పాట్లపై ఆలయ అధికారులు ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. ఆలయ కార్యాలయంలో వివిధ విభాగాలలో పనిచేసే అధికారులు పాల్గొని భక్తులకు అవసరమైన వసతి సౌకర్యాలు గురించి చర్చించారు. అమ్మవారి ఆలయంతో పాటు ఉప ఆలయాలు, వివిధ మండపాలకు ప్రతి ఏడాది మాదిరిగానే విద్యుత్‌దీపాలతో అలంకరించాలని అందుకు సంబంధించి పనుల కోసం టెండర్లు పిలవాలని నిర్ణయించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు,అక్షరాభ్యాసాలకు లోటు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ఇవో తెలిపారు.

## భద్రాచలం వద్ద మళ్లీ పెరిగిన వరద

**భద్రాచలం, సెప్టెంబర్ 10 :** భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం మళ్లీ పెరుగుతున్నది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఎగువన నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నది. దీంతో సోమవారం నుంచి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతూ వస్తున్నది. మంగళవారం ఉదయం 45 అడుగులు దాటింది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీచేశారు. ప్రస్తుతం భద్రాచలం వద్ద 9 లక్షల 46 వేల 412 క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదలవుతోంది. వరద మరింత పెరిగే అవకాశం ఉండడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీచేశారు. కాగా, భారీ వర్షాలతో ప్రాజెక్టులన్నీ నిండుకుండలుగా మారాయి. దీంతో అధికారులు గేట్లు ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేస్తుండటంతో గోదావరి వరద అంతకంతకూ పెరుగుతున్నది. సోమవారం నుంచి లక్షన్నర క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న గోదావరిలోకి అధికారులు విడుదల చేస్తున్నారు. కాగా, గోదావరి ప్రవాహం 48 అడుగులకు చేరితే రెండో ప్రమాద హెచ్చరికను జారీచేయనున్నారు.

## 2కోట్ల విరాళం అందించిన హైదరాబాద్ రేస్‌క్లబ్

**హైదరాబాద్,సెప్టెంబర్10 :** ఖమ్మం జిల్లాలో వరుణుడు బీభత్సం సృష్టించాడు. ఈ క్రమంలో ఖమ్మం వరద బాధితులను ఆదుకునేందుకు హైదరాబాద్ రేస్ క్లబ్ ముందుకొచ్చింది. తనవంతు సాయంగా ముఖ్యమంత్రి సహాయనిధికి రూ. 2 కోట్లను విరాళంగా అందజేసింది. మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో రూ.2 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెకి రేస్ క్లబ్ డైరెక్టర్, ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు శ్రీ రామసహాయం రఘురాంరెడ్డి, మరో డైరెక్టర్ నర్సింహా రెడ్డి అందజేశారు.

# ప్రతి కార్యకర్తను గౌరవించే పార్టీ బీజేపీ

- సభ్యత్వ నమోదు ప్రారంభించిన మెదక్ ఎంపీ రఘునందన్




**వికారాబాద్, సెప్టెంబర్ 10 :** ప్రతి కార్యకర్తను గుర్తించి గౌరవించే పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమే అని ఆ పార్టీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో బీజేపీ సభ్యత్వం నమోదు కార్యక్రమానికి ఎంపీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పూర్తి ప్రజాస్వామ్య బద్దంగా పార్టీ ఎన్నికలు నిర్వహిస్తున్న ఏకైక పార్టీ కూడా బీజేపీనే అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో రానున్న రోజుల్లో అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్న పార్టీ బీజేపీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీకి ఎన్ని సీట్లు వచ్చాయో బీజేపీకి కూడా అన్నే సీట్లు వచ్చాయన్నారు. వికారాబాద్ జిల్లా గురించి గతంలో ఉన్న నాయకులు అనేక మాటలు మాట్లాడారని.. అభివృద్ధి మాత్రం చేయలేదని విమర్శించారు. హైడ్రా గురించి మాట్లాడితే రేవంత్ రెడ్డికి సపోర్ట్ చేస్తుండని సన్నాయి నొక్కులు నొక్కుతుండ్రని మండిపడ్డారు. 'నేను ఎవరికీ వత్తాసు పలకను.... దేశం కోసం ధర్మం కోసం మాట్లాడతా' అని ఎంపీ స్పష్టం చేశారు. 'తెలుగు భాష గురించి అమెరికాలో మాట్లాడుతుంటాడు... ఈయనకు ఎలాగో మాట్లాడడంరాదు ... ఎవడు రాసిచ్చిండోనని చూస్తే శాంపిట్రోడో అనేటోడు రాసించిండు.

దేశాన్ని పాలించిన తాతకు తెలియదు... ఇప్పుడున్న మానవుడికి ఈ దేశం గురించి తెలియదు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తున్న ప్రధాని మోడి గురించి దేశ విచ్చినాన్ని కోరుకునే వారు రాసిస్తే రాహుల్ గాంధీ మాట్లాడుతుండు. రాహుల్ గాంధీకి పెళ్లయిందని ఓ పత్రిక రాస్తే దాన్ని కూడా తల్లి సోనియా గాంధీ ఖండించలే. రాహుల్‌పై తప్పుడు వార్తలతో నాతోటి ఎంపీ గురించి తప్పుడు ప్రచారం చేస్తుండని బీజేపీ నాయకుడు కేసు వేసిన పరిస్థితి' అంటూ రాహుల్ గాంధీపై విరుచుకుపడ్డారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు బీజేపీ గెలిస్తే నే ఈ దేశం క్షేమంగా ఉంటుందని.. అందుకోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి లోకల్ బాడీ ఎన్నికల్లో విజయం సాధించాలని ఎంపీ రఘునందన్ రావు పిలుపునిచ్చారు.

ఉద్యమ కెరటం
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
బుధవారం
11 సెప్టెంబర్ 2024




# ఆప్ ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర

**ఢిల్లీ ఆర్థిక మంత్రి అతిషి సంచలన ఆరోపణలు**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్10:** ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఢిల్లీలోని 'ఆప్' ప్రభుత్వాన్ని కూలదూసేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందని, దొడ్డిదారిన రాష్ట్రపతి పాలన విధించడం ద్వారా ప్రభుత్వాన్ని కూల్చాలనుకుంటోందని ఢిల్లీ ఆర్థిక మంత్రి అతిషి మంగళవారంనాడు తీవ్ర ఆరోపణలు చేశారు. ఢిల్లీ రాజ్యాంగ సంక్షోభాన్ని ఎదుర్కొంటోందంటూ బీజేపీ ఎమ్మెల్యేలు సమర్పించిన మెమొరాండంను రాష్ట్రపతి సచివాలయం హోం మంత్రిత్వ శాఖకు పంపిన నేపథ్యంలో అతిషి తాజా ఆరోపణలు చేశారు. ఆప్ ప్రభుత్వాన్ని కుప్పకూలిస్తే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌కు మొత్తం 70 సీట్లు కట్టబెట్టడం ద్వారా ప్రజలే బీజేపీకి గట్టి గుణపాఠం చెబుతారని, బీజేపీకి జీరో స్కోర్‌కే పరిమిత మవుతుందని అతిషి తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను ఆపరేషన్ కమలం పేరుతో కూల్చివేసే చరిత్ర బీజేపీది. మహారాష్ట్ర, కర్ణాటక, మణిపూర్ రాష్ట్రాలు ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొన్నాయని అని అతిషి ఉదహరించారు.

## శాటిలైట్ ఆధారిత ఎలక్ట్రానిక్ టోల్

### ప్రయాణించిన దూరానికే ఛార్జ్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10:** శాటిలైట్ ఆధారిత ఎలక్ట్రానిక్ టోల్ వసూలు దిశగా మరో ముందడుగు పడింది. ఎప్పటి నుంచో ఈ విధానాన్ని తీసుకొస్తామని ప్రకటిస్తూ వస్తున్న కేంద్ర రవాణా శాఖ.. తాజాగా దీన్ని నోటిఫై చేసింది. ఈ మేరకు జాతీయ రహదారుల ఫీజు నిబంధనలను సవరిస్తూ మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. దీని ప్రకారం.. టోల్ ప్లాజాల వద్ద కొత్తగా గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ ఆధారిత టోల్ విధానం అమల్లోకి రానుంది. ప్రస్తుతం అనుసరిస్తున్న ఫాస్టాగ్, ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ టెక్నాలజీకి అదనంగా ఈ కొత్త విధానం అమలు కానుంది. నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్‌తో కూడిన ఆన్ బోర్డు యూనిట్ కలిగిన వాహనాలు టోల్ ప్లాజా మీదుగా వెళ్లినప్పుడు.. ప్రయాణించిన దూరానికి గానూ టోల్ ఫీజు ఆటోమేటిక్‌గా చెల్లింపు జరిగిపోతుంది. ఈ తరహా వాహనాలకు ప్రత్యేక లేన్‌లను అమర్చనున్నారు. నావిగేషన్ డివైజ్ లేని వాహనాలకు సాధారణ టోల్ ఛార్జీలే వర్తిస్తాయి. అలాగే, కొత్తగా 20 కిలోమీటర్ల వరకు జీరో టోల్ కారిడార్‌ను తీసుకొచ్చారు. అంటే జాతీయ రహదారిపై 20 కిలోమీటర్ల వరకు టోల్ చెల్లించాల్సిన అవసరం లేదు. ఆపై ప్రయాణిస్తే దూరానికి తగ్గట్లు టోల్ చెల్లించాల్సి ఉంటుంది. టోల్ ప్లాజాల వద్ద రద్దీని తగ్గించేందుకు కేంద్రం ఎప్పటికప్పుడు మార్పులు చేస్తోంది. ఒకప్పుడు మాన్యువల్‌గా చెల్లించే విధానం ఉండగా.. కొన్నేళ్ల క్రితం ఫాస్టాగ్‌ను తీసుకొచ్చారు. దీంతో కొన్ని సెకన్ల పాటు వాహనం ఆపి తర్వాత ముందుకెళ్లాల్సి ఉంటుంది. పైగా కిలోమీటర్లతో సంబంధం లేకుండా టోల్ చెల్లించాల్సిందే. కొత్త విధానంలో వాహనంలో ఉండే డివైజ్ ఎంత దూరం ప్రయాణించిందీ లెక్కగడుతుంది. దీంతో ప్రయాణించిన దూరానికే టోల్ చెల్లించాల్సి ఉంటుంది. పైగా టోల్ ఎ÷-లాజాల వద్ద ఆగాల్సిన అవసరం లేదు. తొలుత ప్రధాన జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలపై ఈ విధానాన్ని అమలు చేసి... తర్వాత దేశవ్యాప్తంగా తీసుకురానున్నట్లు తెలుస్తోంది.

## వరద నష్టంపై కేంద్రానికి మధ్యంతర నివేదిక

**న్యూఢిల్లీ,సెప్టెంబర్10:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ భేటీ అయ్యారు. రాష్ట్రంలోని వరద పరిస్థితుల్ని ఆమెకు వివరించారు. వరద నష్టంపై మధ్యంతర నివేదికను అందజేశారు. రాష్ట్రంలో కేంద్రబృందాలు పర్యటిస్తున్నాయని తెలిపారు. వరదలపై మరో నివేదికను వారంలోగా ఇస్తామని చెప్పారు. భేటీ అనంతరం పయ్యావుల మీడియాతో మాట్లాడుతూ.. కేంద్రమంత్రి సానులకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## భారత్‌లో ప్రతి గంటకు 53 ప్రమాదాలు

### కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10:** భారత్‌లో ప్రతి గంటకు 53 ప్రమాదాలు జరుగుతున్నాయని.. ఇందులో 19 మరణాలు నమోదవుతున్నాయంటూ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రోడ్డు భద్రతపై వాహనాల తయారీ కంపెనీలకు ఆయన కీలక విజ్ఞప్తి చేశారు. ఇటీవల కాలంలో భారతీయ ఆటోమొబైల్ పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ.. రహదానులపై వాహనదారులు, పాదచారులకు సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి సూచించారు. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన సొసైటీ ఆఫ్ ఇండియాన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ 64వ వార్షిక సదస్సులో కేంద్రమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడ్కరీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించడంపై భాగస్వాములు దృష్టి సారించాలని కోరారు. దేశంలో అందరికీ సురక్షితమైన రహదానులను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. డ్రైవర్లు స్థానిక నియమాలు, నిబంధనలపై అవగాహన కలిగి ఉన్నారని, అలాగే వాహనాలు నడపడం, నడపడంలో నైపుణ్యం కలిగి ఉండేలా డ్రైవింగ్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని తయారీదారులను కోరారు. దేశంలో ప్రతి గంటకు 53 ప్రమాదాలు, 19 మరణాలు సంభవిస్తున్నాయని.. ఈ విషయంలో ఒక్కసారి ఆలోచన చేయాలని కోరారు. ప్రమాదాల్లో 45శాతం ద్విచక్ర వాహనాలతో, 20శాతం పాదచారులతోనే జరుగుతున్నాయన్నారు. శిక్షణ పాఠశాలలు ఏర్పాటు చేయగలిగితే డ్రైవర్లకు శిక్షణ ఇవ్వగలమని.. ఇది నిజంగా సానుకూల పరిష్కారం కావచ్చన్నారు. నాసిరకం రోడ్ల నిర్మాణం, సూచికలపై కేంద్ర రోడ్లు రహదారుల శాఖ దృష్టి సారించిందన్నారు. వాహనాల భద్రతను సైతం నొక్కి చెప్పారు. భారత్ ఎన్‌క్యాప్ ప్రాముఖ్యతను సైతం ఆయన హైలెట్ చేశారు. కస్టమర్లకు సురక్షితమైన వాహనాలను కలిగి ఉండేందుకు తయారీదారుల మధ్య ఆరోగ్యకరమైన పోటీని భారత్ ఎన్‌క్యాప్ నిర్ధారిస్తుందన్నారు. కార్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్ (ఔఅంఖ) అనేది భారత మార్కెట్‌లో విక్రయించే వాహనాలకు సొంత క్రాష్ సేఫ్టీ రేటింగ్. ప్రయాణీకుల భద్రత, పిల్లల భద్రత, కారులో అందుబాటులో ఉన్న సేఫ్టీ పరికరాల ఆధారంగా ప్రతి కారు మోడల్‌కు రేటింగ్ ఇస్తుంది.

## వినేశ్‌కు పోటీగా యోగేశ్

**న్యూఢిల్లీ,సెప్టెంబర్10:** అసెంబ్లీ ఎన్నికల తేదీ దగ్గరపడుతున్న కొద్దీ హరియాణాలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. అన్ని పార్టీలు వం-ుసపెట్టి అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తున్నాయి. స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ పోటీ చేస్తుండటంతో జులానా అసెంబ్లీ నియోజకవర్గం వార్తల్లో నిలిచింది. ఆమె కాంగ్రెస్ అభ్యర్థికాగా.. అక్కడి నుంచి భాజపా యూత్ లీడర్ కెప్టెన్ యోగేశ్ బైరాగిని బరిలో దింపింది. దాంతో అక్కడ వినేశ్ వర్సెస్ యోగేశ్‌గా మారింది.హరియాణాలో మొత్తం 90 నియోజకవర్గాలు ఉండగా.. 21 మంది అభ్యర్థులతో భాజపా రెండో జాబితాను విడుదల చేసింది. అందులోనే జులానా నుంచి యోగేశ్‌కు టికెట్ కేటాయించినట్టు వెల్లడించింది. ఆయన భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు. భాజపా స్పోర్ట్స్ సెల్ హరియాణా విభాగానికి కో కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు. తన ఫేస్‌బుక్ బయోలో మాజీ పైలట్‌గా పేర్కొన్నారు. ఆయనది జింద్ జిల్లా. భాజపా ఇప్పటికే 67 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసిన సంగతి తెలిసిందే. భారత స్టార్ రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, బజరంగ్ పునియాలు ఇటీవల కాంగ్రెస్‌లో చేరారు. దిల్లీలోని ఆ పార్టీ ప్రధాన కార్యాలయంలో సీనియర్ నేతల సమక్షంలో వీరిద్దరూ కాంగ్రెస్ కండువా వేసుకున్నారు. దీనికి ముందు ఈ రెజ్లర్లు అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసానికి వెళ్లి ఆయన్ను కలిశారు. మరోవైపు, పార్టీలో చేరడానికంటే ముందే.. భారత రైల్వేలో ప్రస్తుతం తాము చేస్తున్న ఉద్యోగాలకు వినేశ్, పునియా రాజీనామా చేశారు.

# జగన్ విద్రోహం కారణంగానే బెజవాడకు దుర్గతి

**బుడమేరు ప్రాంతంలో సీఎం చంద్రబాబు పర్యటన**

**గండ్లు పూడ్చే పనులను పరిశీలించిన ముఖ్యమంత్రి**



**విజయవాడ,సెప్టెంబర్ 10:** ప్రజలపై విద్వేషంతో మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి చేసిన జాతి ద్రోహం ఫలితమే బెజవాడ ముంపునకు కారణమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. వరదలపై 10రోజుల పాటు అహర్నిశలూ శ్రమించి ఓ పెద్ద యుద్ధమే చూశానని అన్నారు. ఓ దుర్మార్గుడు నిర్లక్ష్యం ఎంతమంది పాలిట శాపమో బుడమేరు ఉగ్రరూపమే ఓ పాఠమని ఆరోపించారు. బుడమేరులో మంగళవారం సీఎం చంద్రబాబు సందర్శించారు. బాధితులను కలిసి వారికి అందుతున్న సహాయక చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. బుడమేరుకు విజయవాడ నగరం వైపు పడిన 3 గండ్లను వైసీపీ ప్రభుత్వం ఎందుకు పూడ్చలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. బుడమేరు దాల్చిన ఉగ్రరూపంతో ఈ నీరు విజయవాడ నగరాన్ని ముంచెత్తటంతో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి తలెత్తిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు పులివాగు కూడా వచ్చి ఇక్కడే కలిసిందని తెలిపారు. ఆర్మీ కూడా చేతులెత్తేసే పరిస్థితుల్లో మంత్రి రామానాయుడు నేతృత్వంలోని బృందం అహర్నిశలు పనిచేసి బుడమేరు గండ్లు పూడ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తుచేశారు. మరో మంత్రి నారా లోకేష్ వివిధ శాఖలను సమన్వయం చేస్తూ తెరవెనుక ఎంతో కృషి చేశారని అభినందించారు. బుడమేరుపై అక్రమ కట్టడాలు కట్టి రిజిస్ట్రేషన్‌లు చేసుకోవడంతో నీరు దిగువకు పారని పరిస్థితి తలెత్తిందని విమర్శలు చేశారు. ఓ దుర్మార్గుడి పాలనలో చేసిన తప్పుడు పనులతో ఇంతమంది ప్రజలు ఇబ్బంది పడ్డారని విమర్శలు చేశారు. జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన వ్యవస్థలను గాడిలో పెట్టడానికే 2 నుంచి 3రోజుల సమయనీ పట్టిందని అన్నారు. ఎన్నో కష్టాలు నష్టాలు ఓర్చి గండ్లు పూడ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అయినా కొన్ని లీకేజీలు ఉండటంతో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుద్ధి లేకుండా బోట్లు వదిలి ప్రకాశం బ్యారేజీకి ముప్పు తెచ్చే కుట్రలు పన్నారని ఆరోపించారు. 10రోజులు విశ్రాంతి తీసుకోకుండా రాత్రిపగలు పని చేసిన అధికార యంత్రాంగాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు, రాజకీయ ముసుగులో మాట్లాడుతున్న నేరస్తుల ముసుగు తొలగిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు మాస్ వార్నింగ్ ఇచ్చారు. నేరస్తులను నేరస్తులుగానే ప్రజలముందు నిలపెడతా నని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. నేర సామ్రాజ్యం విస్తరణకు రాజకీయ ముసుగు తొడిగితే ఊరుకునేది లేదని మందలించారు. వరదలపై యుద్ధంలో గెలిచినా, జరిగిన నష్టాన్ని మాత్రం పూడ్చలేకపోయామని వాపోయారు. సూర్యాస్తమయం అయ్యాక యుద్ధం చేయకూడదనే నియమాలుంటాయి కానీ వరదలపై యుద్ధంలో ఆ అవకాశం కూడా లేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇతర ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. అంతిమంగా ప్రతీ ఒక్కరికీ న్యాయం చేసి, అంతా నిలదొక్కుకునే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వాహనాల స్పేర్ పార్ట్స్ కూడా వందశాతం సబ్సిడీ ఇచ్చేలా కంపెనీలతో మాట్లాడానని వివరించారు. రేపు ఉత్తరాంధ్రలో పర్యటిస్తానని తెలిపారు. అధికవర్షాలతో దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలిస్తానని సీఎం చంద్రబాబు చెప్పారు. విశాఖపట్నం, ఏలేరు ప్రాజెక్టు ప్రాంతాల్లో తిరిగి ఎల్లుండి నందివాడ, కొల్లేరుల్లో తిరిగి బాధితులను పరామర్శిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

# నీటి నిల్వ ప్రాంతాల్లో చెత్త తొలగింపు

**త్వరలోనే వైద్య శిబిరాల ఏర్పాటు**

**వరదప్రాంతాల్లో మంత్రి నారాయణ పర్యటన**

**విజయవాడ, సెప్టెంబర్ 10:** బుడమేరు వరద ప్రాంతాల్లో మంత్రి నారాయణ మంగళవారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సింగ్ నగర్‌లో వరద ముంపు తగ్గిందన్నారు. నాలుగైదు డివిజన్‌లలో లోతట్టు ప్రాంతాల్లో నీరు ఉందన్నారు. కండ్రిక వద్ద రోడ్డు సమాంతరంగా లేదని.. ఒక వైపు నీరు నిలవడంతో మోటార్లతో కాలువలకు మళ్లించామని చెప్పారు. బుధవారం సాయంత్రానికి ఎక్కడా వరద నీరు లేకుండా చేస్తామన్నారు. నీరు నిల్వ ఉన్నప్పటికీ చెత్తను తొలగించకుంటే అంటు వ్యాధులు వస్తాయని, అందుకే నీటిలో ఉన్న చెత్తను తొలగిస్తున్నామని అన్నారు. వైద్యారోగ్య శాఖతో కలిసి హెల్త్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. చంద్రబాబు సారధ్యంలో చేపట్టిన సహాయక చర్యలపై వరద బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. పాడైన వస్తువులు, వాహనాల విషయంలో కూడా ఇన్సూరెన్స్ కంపెనీలతో ప్రభుత్వం మాట్లాడుతుందని తెలిపారు. వాహనాల మరమ్మత్తులకు యాభై శాతం ప్రభుత్వం భరిస్తుందన్నారు. పది వేల మంది కార్మికులు ముంపు ప్రాంతాల్లో క్లీనింగ్‌లో ఉన్నారన్నారు. మూడు రోజుల్లో విజయవాడ పూర్తిగా యథాస్థితికి వస్తుందన్నారు. నిన్నటి నుంచి ప్రారంభమైన సర్వే రేపటితో ముగుస్తుందన్నారు. చంద్రబాబు నివేదికను పరిశీలించి బాధితులకు సాయం అందిస్తారని మంత్రి నారాయణ వెల్లడించారు. కాగా... పాయకపురంలో వరద ముంపు ప్రాంతాల్లో మంత్రి పొంగూరు నారాయణ సోమవారం పర్యటించారు. రైతు బజార్ రోడ్డులో వరద నీరు ఉన్న ప్రాంతాల్లో బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పారిశుద్ధ్య పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. శానిటేషన్‌లో భాగంగా డ్రైనేజీపై బ్లీచింగ్ చల్లారు. చాలా ప్రాంతాల్లో శానిటేషన్ పనులు పూర్తి చేస్తామని అన్నారు. మళ్లీ తిరిగి వర్షం రావడంతో కొంత పనులకు అంతరాయం కలిగిందని,. డ్రైనేజ్ పనులపై కూడా పూర్తి స్థాయిలో దృష్టి పెట్టామని మంత్రి తెలిపారు.





# పెళ్లి రోజు కూడా ప్రజల సేవలోనే

**చంద్రబాబును కలెక్టరేట్‌లోఓ కలుసుకున్న భువనేశ్వరి**

**అమరావతి,సెప్టెంబర్10:** దాదాపు పది రోజులుగా సీఎం చంద్రబాబు కలెక్టరేట్‌లోనే ఉంటూ.. బస్సులోనే బస చేస్తున్నారు. మంగళవారం చంద్రబాబు, భువనేశ్వరీ దంపతుల పెళ్లి రోజు. అయినా సరే.. చంద్రబాబు ఇక్కడే వరద సహాయక చర్యల్లో నిమగ్నమై ఉండటంతో భువనేశ్వరి.. భర్తను కలిసేందుకు ఎన్టీఆర్ కలెక్టరేట్ ప్రాంగణానికి వచ్చారు. గత ఏడాది పెళ్లి రోజున చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు. ఇప్పుడు వరద సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నారు. దీంతో భువనేశ్వరి వెళ్లి చంద్రబాబును కలిశారు. ఆమెతో కాసేపు మాట్లాడి వెంటనే చంద్రబాబు.. అధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో 10వ రోజు అందుతున్న సహాయక చర్యలపై సీఎం చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉత్తరాంధ్ర జిల్లాలు, కాకినాడ, తూర్పు గోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి భారీ వర్షాలు, ప్రస్తుత పరిస్థితులను చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. వరద ముంపుపై ఎన్యుమరేషన్ రేపు సాయంత్రానికి పూర్తి చేయాలన్నారు. ఏ ఒక్కరూ మిస్ అవ్వకుండా ఎమ్యునరేషన్ జాగ్రత్తగా చేయాలన్నారు. ఈ రోజు సాయంత్రానికి వీధుల్లో నీళ్లన్నీ క్లియర్ అయిపోతాయన్నారు. పారిశుధ్యం పనులు నిరంతరం కొనసాగాలన్నారు. నిత్యావసర సరుకులు పంపిణీ బాగా జరుగుతోందని... నేటి సాయంత్రానికి సరుకుల పంపిణీ కూడా పూర్తి చేయాలని చంద్రబాబు ఆదేశించారు. విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొంటే ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించగలుగుతామని చంద్రబాబు పేర్కొన్నారు. మనది తుఫాన్లు అధికంగా ఉండే ప్రాంతమని.. దానికి అనుగుణంగా సమర్థవంతంగా ఎదుర్కొనేలా వ్యూహం సిద్ధం చేసుకోవాలన్నారు. వర్ష సూచన ఉన్న జిల్లాల అధికారులను ముందుగానే అలెర్ట్ చేయడం వల్ల ప్రాణ నష్టం తప్పిందని సీఎంకు ఆయా జిల్లాల అధికారులు తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాలు, ఈస్ట్, అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతామారామరాజు, కాకినాడ జిల్లాల్లో ముందస్తు చర్యలతో పరిస్థితులు సాధారణంగానే ఉన్నాయని ఆయా జిల్లాల కలెక్టర్లు చెబుతున్నారు. జిల్లా కలెక్టర్లు అప్రమత్తత ఉండాలని.. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో వర్షాలు, వాగులు, వంకల పరిస్థితిపై పూర్తి అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు.

# ఒప్పంద ప్రాతిపదికన వైద్యాధికారుల పోస్టుల భర్తీ

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్:** జాతీయ ఆరోగ్య పథకం నందు ఒప్పంద ప్రాతిపదికన మంజూరైన ప్రధానమంత్రి జన్ మన్ ఎంఎంయు యూనిట్ కోసం ఖాళీగా ఉన్న వైద్యాధికారుల పోస్టులను భర్తీ చేస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ ఆరోగ్య పథకం కింద 8 వైద్య అధికారుల పోస్టులను భర్తీ చేసేందుకు ఈ నెల 12న ముఖాముఖి పద్ధతిన దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. అభ్యర్థులు ఎంబీబీఎస్ పూర్తి చేసి రాష్ట్ర వైద్య పరిషత్ లో రిజిస్టర్ చేయబడిన 6 నెలల సోనోలాజి కోర్సు పూర్తి చేసి ఉండాలని తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తుతో పాటు తమ నిజ ధ్రువపత్రాలు, గెజిటెడ్ అధికారితో సంతకం చేయబడిన ధ్రువపత్రాల నకలు ప్రతులతో 12న ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల లోపు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని ఎఫ్ 1 బ్లాక్ మొదటి అంతస్తులో రూమ్ నం.25 లో హాజరు కావాలని, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



# చాకలి ఐలమ్మకు నివాళులు

**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** వీరనారి చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక రిమ్స్ ఆసుపత్రి ముందు చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆదిలాబాద్‌కలెక్టర్ రాజర్షి షా పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిన ఐలమ్మ జయంతి ఉత్సవాలను, అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించి 2022 సెప్టెంబరు 22న ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో 1895, సెప్టెంబరు 26న ఓరుగంటి మల్లమ్మ, సాయిలుకు నాలుగవ సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించిందని, వీరిది వెనుకబడిన కుటుంబం,చాకలి కులవృత్తే వారికి జీవనాధారం. పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో ఐలమ్మ బాల్య వివాహం, వీరికి ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె. 1940-44 మధ్య కాలంలో విస్నూర్ లో దేశ్ముఖ్, రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టిందని అన్నారు. ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10, 1985 న అనారోగ్యంతో మరణించిందని పేర్కొన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజలింగు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యలు పరిష్కారం కాదు

## స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న రైతు



**ఉద్యమ కెరటం, నేరడిగొండ:** ఆత్మహత్యలే సమస్యకు పరిష్కారం కాదని స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న రైతు అన్నారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఇంద్రవెల్లి మండలంలోని గౌరపూర్ గ్రామ పంచాయతీ ముందర గ్రామానికి చెందిన రైతులు, యువకులు, నిరుద్యోగులు, విద్యార్థులతో కలిసి ఆత్మహత్యల నివారణపై అవగాహన కల్పించారు. గతంలో ఆత్మహత్యలకు పాలుపడ్డ వారికి కొవ్వొత్తులు వెలిగించి, నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ, పట్టణ, రాష్ట్ర, దేశస్థాయిలో జరిగినటువంటి ఆత్మహత్యలు చేసుకోకుండా ప్రయత్నం చేయడమేనని ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. గ్రామీణ యువతి, యువకులు ఉన్నతమైన చదువులు చదివి, ఉద్యోగం రాకపోవడం, తాము పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించకపోవడం మూలంగా, దేశానికీ అన్నం పెట్టే అన్నదాతలకు సరిగ్గా పంటలు పండక, తెచ్చిన పంట పెట్టుబడి కోసం అప్పులు చేసి, అప్పులు ఎలా తీర్చాలోనని ప్రతి రోజు మథన పడుతున్న ఎందరో రైతులు ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు ఉన్నాయని వాపోయారు. విద్యార్థులు ఆత్మహత్యలకు ప్రధాన కారణాలు నిరుద్యోగం, పరీక్షలు, విద్య ఒత్తిడి, ప్రేమ వ్యవహారాలు, వ్యసనాలు, ర్యాగింగ్ వేధింపులు, రైతులకు పంటలు తాను ఆశించినంత పంటలు పండక రైతులు, రాష్ట్రం, దేశంలో కొన్ని లక్షలమంది రైతులు ఆత్మ చేసుకున్న సందర్భాలు ఉన్నాయన్నారు. ఇక నుంచి ఎవరు కూడా ఆత్మహత్యలు చేసుకోవద్దని వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జాదవ్ అశోక్ కుమార్, సక్కరే సుందర్, చీమ్నాజీ, అంకుష్ మలుకు, సుమిత్, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

**ఉద్యమ కెరటం, నేరడిగొండ:** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ నరేందర్ రాథోడ్ అన్నారు. మండలంలోని తర్నం గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. అనంతరం గ్రామ వీధుల్లోకి వెళ్లి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. పరిశుభ్రత పాటిస్తేనే ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. నివాస ప్రాంతాల్లో మురికి నీరు, నిల్వ నీటిని తొలగించాలన్నారు. లేని పక్షంలో దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్య వంటి వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిశుభ్రత పట్ల ప్రజలకు చైతన్య పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నరేందర్, హెచ్‌ఏ నరేందర్, ఏఎన్‌ఎంలు గంగామణి, శ్యామల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





# మహనీయుల పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందిద్దాం

## ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే కలెక్టరేట్‌లో చాకలి ఐలమ్మ వర్ధంతి

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్:** మహనీయుల పోరాటం స్ఫూర్తిని భావితరాలకు అందిద్దామని ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సమావేశ మందిరం లో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, ఆసిఫాబాద్, సిర్పూర్ ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావుతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి, భూమికోసం, భుక్తి కోసం పోరాటం చేసిన ధైర్యశాలి, వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. స్వాతంత్ర ఉద్యమం, తెలంగాణ సాయుధ తొలి దశ పోరాటంలో ఎందరో మహనీయుల కృషి ఉందని, వారి పోరాట పటిమను ఆదర్శంగా తీసుకొని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, జిల్లాలో మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ జాగీర్దారులు, భూస్వాముల అణిచివేతను ఎదిరించి అణగారిన వర్గాల సంక్షేమం కోసం పోరాడిన చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. మహనీయులు ఆచరించి చూపిన మార్గాలను ఆచరించి వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సజీవన్, ఫ్యాక్స్ అధ్యక్షులు అలీబిన్ అహ్మద్, జిల్లా రజక సంఘం అధ్యక్షుడు కడతల మల్లయ్య, జ్యోతిబాపూలే సంఘం అధ్యక్షుడు శంకర్, రజక, వెనకబడిన తరగతుల సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తాండూర్‌లో చాకలి ఐలమ్మ వర్ధంతి



**ఉద్యమ కెరటం, తాండూర్:** తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను మంగళవారం తాండూర్ మండల కేంద్రంలోని ఐబి లో రజక సంఘం బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రజక సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చంద్రగిరి సాంబయ్య, తాండూర్ మండల అధ్యక్షులు ఏమలకుర్తి భరత్, ఉపాధ్యక్షులు తాండూరి మల్లేష్, యువత అధ్యక్షులు నరేష్, జనరల్ సెక్రెటరీ చంద్రగిరి విగ్నేష్, కోశాధికారి ఓరగంటి వెంకటేష్, రజక సంఘం సభ్యులు రాదండి రాజు, సిరికొండ రాజేష్, మాల్రాజ్ వంశీ, ఒరుగంటి సాగర్, ఏమలకర్తి అరవింద్, లతోపాటు నాయకులు మామిడాల రాజేష్, పాగిడి చిరంజీవి, దాగం రాజారాం తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పోరాటాలు

## బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ రమేష్

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ టౌన్ :** చాకలి ఐలమ్మ స్ఫూర్తితో బీసీ వర్గాల కోసం పోరాటాలు చేస్తామని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ రమేష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో భూస్వాములు, పెత్తందారులకు ఎదురుతిరిగి ఉద్యమించారు వెట్టిచాకిరి నిర్మూలన కోసం భూమి భుక్తి విముక్తి కోసం అనేక పోరాటాలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిమ గిరిజన కొలాం సేవా సంఘం రాష్ట్ర నాయకులు ఆత్రం భీంరావు, బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పురుషోత్తం బాలేష్, ప్రధాన కార్యదర్శి గాజుల జక్కయ్య, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు వైరేగడే మారుతి,ప్రచార కార్యదర్శి మిట్ట తిరుపతి, మాలి సంఘం జిల్లా అధ్యక్షులు నాగోసె శంకర్ బిసి సంఘాల నాయకులు సామల సాయి, డాక్టర్ బలరాం బిసి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# బెజ్జూర్ మండలంలో వైద్య శిబిరాలు

ఉద్యమ కెరటం, బెజ్జూర్: బెజ్జూర్ మండలంలోని బెజ్జూర్, పెద్ద సిద్దాపూర్, అంబగట్ట, అందుగులగూడ, ముంజంపల్లి గ్రామాల్లో ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ ధోత్రి ఆదేశాల మేరకు బెజ్జూర్ సామాజిక ఆసుపత్రి సూపర్ వైజర్ కమల ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. ఇందులో రోగులకు వైద్య పరీక్షలు చేసి, మందులు అందించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఎంపీడీవో గౌరీ శంకర్ మాట్లాడుతూ ప్రతిరోజు బెజ్జూర్ సామాజిక ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేసిన తర్వాతనే మందులు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ కెరటం
నిజం.. రక్షణ రక్షతః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
బుధవారం
11 సెప్టెంబర్ 2024




# అధైర్య పడొద్దు.. న్యాయం చేస్తాం

## ఉన్నత అధికారులకు నివేదించేందుకే సర్వే ● ఆర్డీవో వినోద్ కుమార్

**ఉద్యమ కెరటం, నేరడిగొండ:** కుప్టి హైడల్ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ముంపునకు గురవుతున్న బాధితులు ఎవరూ అధైర్య పదవద్దని ఆర్డీవో వినోద్ కుమార్ సూచించారు. కుప్టి గ్రామ సమీపంలో కడెం వాగుపై నిర్మిస్తున్న హైడల్ ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా సర్వే కోసం వస్తున్న అధికారులను అడ్డుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న ఆర్డీఓ, మంగళవారం నీటి పారుదల శాఖ ఉన్నత అధికారులు, స్థానిక తహసీల్దార్ ఎంఏ కలీంతో కలిసి కలిసి కుప్టి, కుమారి గ్రామాలను సందర్శించారు. ముంపు బాధితులతో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామస్తులు వారి సమస్యలను ఆర్డీవోకు వివరించారు. గ్రామస్తులు కుప్టి హైడల్ ప్రాజెక్టు చేయడానికి సర్వే చేస్తున్నారని, సర్వే చేసిన తర్వాత తమకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తారని, అలా చేయడం వల్ల బతుకుతెరువును కోల్పోతామని, సర్వే నిర్వహించిన తర్వాత ప్రభుత్వం వారికి నచ్చిన విధంగా మాకు ప్రాజెక్టు ప్రాంతంలో ఉన్న భూములకు స్థలాలకు నిధులు చెల్లించి మిగతా చుట్టుపక్కల ఉన్న భూములను పట్టించుకోకపోతే మా పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. అంతేకాకుండా మాకు కనీసం గిట్టుబాటు ధర అయ్యే విధంగా అయినా నిధులు ఇచ్చినట్లయితే, వేరే ప్రాంతంలో వ్యవసాయ భూములను తీసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని, అంతేకాకుండా ఇళ్ల స్థలాల కోసం ప్రాజెక్టు ప్రాంతంలో ఉన్న గ్రామాల వాసులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తే బాగుంటదన్నారు. పునరావాసం కల్పించిన తర్వాత అప్పుడు పనులు ప్రారంభిస్తే బాగుంటుందన్నారు. కానీ, పునరావాసం కల్పించకుండా ఉన్న పంట పొలాలను కోల్పోయి అంధకారంలో మాత్రం నెట్టొద్దని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో వినోద్ కుమార్ మాట్లాడుతూ మీరు ఎటువంటి అధైర్య పడవద్దన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న సర్వే ఎన్ని ఎకరాల భూమి ప్రాజెక్టు నిర్మాణంలో పోతుందని నిర్ధారించడానికి మాత్రమేనని అంతకుమించి మీకు తెలియకుండా ఈ సర్వే నిర్వహించి ప్రాజెక్టు నిర్మించడానికి కాదని మీరు ఆందోళన చెందాల్సిన పని లేదని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు అండగానే ఉంటుందని ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా ఎటువంటి నిర్ణయాలు ప్రభుత్వం తీసుకోదని పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ ప్రాజెక్టు కు ఎన్ని ఎకరాలైతే అవసరము అంతవరకే తీసుకుంటామని అంటున్నారు. అంటే చుట్టుపక్కల తలో ఎకరం రెండెకరాలు మిగిలిపోతే ఆ వ్యవసాయ భూమిని సాగు చేసుకోవడం ఎలా అని ఆర్డీవో మోహన్ ను గ్రామస్తులు ప్రశ్నించారు. అలా అయితే మేము వ్యవసాయ భూములను ఇవ్వడానికి సిద్ధంగా లేమని చెప్పారు. ఒకవేళ మిగిలిపోయినట్టు అయితే ఆ భూమి కోసం మళ్లీ అట్టి ప్రాజెక్టును దాటుకుని ఎలా రావాలని అన్నారు. మళ్లీ ఎలా వ్యవసాయం చేసుకోవాలని, లేకపోతే ప్రాజెక్టు నిండిపోయి, మిగిలి ఉన్న వ్యవసాయ భూమిలోకి నీరు చేరిపోతుందన్నారు. అప్పుడు తమ పరిస్థితి ఏంటి అంటూ గ్రామస్తులు వాపోయారు. గ్రామస్తులు అడిగిన దానికి బదులుగా మిగిలిన వ్యవసాయ భూమిని దృష్టిలోకి తీసుకొని కలెక్టర్‌తో చర్చించి ఏదైనా ఆలోచనకు వస్తామని ఆర్డీవో గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఆయన వెంట నీటి పారుదల శాఖ అధికారులు, స్థానిక రెవిన్యూ అధికారులు, ఆయా గ్రామాల పెద్దలు కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# జైనూర్ బాధితులకు ఆదుకోవాలి

## బాధ్యులపై చర్యలు తీసుకోవాలి ● ముస్లిం వెల్ఫేర్ సొసైటీ



**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ :** జైనూర్ ఘటనలో సర్వం కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఉబేద్ బీన్ యాహియ (తారిక్) డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ మహిళపై దాడి చేసిను దుండగుడిని చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జైనూరులో సామాన్యుల ఆస్తులను నష్టం చేసి బాధితులకు అన్యాయం చేసిన దుండగులను గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేశారు. మసీదులపై దాడి చేయడం చాలా బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు మహమ్మద్ జమీర్ , సయ్యద్ సొజర్, షేక్ సలీం, ముబాషిర్ , ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# నషా ముక్త్ భారత్ అభియాన్ ర్యాలీ




## ● ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు హాజరు

**ఉద్యమ కెరటం, కాగజ్ నగర్ టౌన్ :** పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో మంగళవారం ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ ర్యాలీ నిర్వహించారు. దీనికి సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు హాజరై, ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లు, సారా, గుట్కా ఇతర మత్తు పదార్థాలు సేవించి చాలామంది తమ ఆరోగ్యాన్ని చెడగొట్టుకుంటున్నారని, ఎంతోమంది క్యాన్సర్ల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకించి యువత వ్యసనాలకు దూరంగా ఉండి భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి మనీషా, బ్రహ్మకుమారీలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# సేవా భావంతో విధులు నిర్వహించాలి




## కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ :** జాతీయ ఆరోగ్య పథకం కింద ఒప్పంద పద్ధతిన నియమితులైన వారు సేవా భావంతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో నూతనంగా ఒప్పంద పద్ధతిన స్టాఫ్ నర్స్, ఎంఎల్ హెచ్ పీ, ఫార్మాసిస్టులు, ఇతర క్యాడర్లలో నియమితులైన వారికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం భట్ తో కలిసి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ ఆరోగ్య పథకం క్రింద 58 మందిని ఒప్పంద పద్ధతిన నియమించడం జరిగిందని తెలిపారు. అన్ని వృత్తులలో వైద్య వృత్తి చాలా గొప్పదని, ప్రజల ప్రాణాలను కాపాడటం బాధ్యతగా తీసుకోవాలని, సేవా భావంతో తమ వృత్తిని నిర్వహించాలని తెలిపారు. నియమితులైన వారిలో జిల్లాకు చెందిన వారు ఉన్నారని, విధులలో సమయపాలన పాటిస్తూ ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించాలని, వర్షాకాలం కావడంతో ముఖ్యంగా సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు నియంత్రించేందుకు తమ వంతు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన స్థలం పరిశీలన



**ఉద్యమ కెరటం, తాండూర్:** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 15న మేజర్ తాండూర్ పంచాయతీ పరిధిలో గణనాథుల ఊరేగింపు, నిమజ్జనంలో భాగంగా ముందస్తుగా తాండూర్ పెద్ద చెరువు నిమజ్జన స్థలాన్ని తాండూర్ తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్, ఎంపీడీవో పీ శ్రీనివాస్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కుమారస్వామి ఆధ్వర్యంలో అధికారులు పరిశీలించారు. శోభాయాత్ర అనంతరం రాత్రి వేళలో నిమజ్జన కార్యక్రమంలో భాగంగా ఎలాంటి ఆటంకాలు లేకుండా చెరువు గట్టుమీద వీధి దీపాలతో పాటు చెరువులోకి ఎక్కువ మందిని పంపియకుండా పోలీసు సిబ్బందిని ఆదేశించాలని, గజ ఈతగాల్లను ఏర్పాటు చేసేలా ముందస్తు ప్రణాళికను రూపొందించడం జరుగుతుందన్నారు. వర్షానికి చెరువు గట్టు మీద వాహనాలు జారి పడకుండా అక్కడక్కడ మట్టితో పూడ్చివేతతో పాటు చెరువు గట్టు పక్కన పిచ్చి మొక్కల తొలగింపు, చదును చేసేలా ఏర్పాట్లు చేయించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి దివాకర్, కాంగ్రెస్ తాండూర్ మండల అధ్యక్షులు ఎండీ ఈసా, మాజీ ఎంపీటీసీ సిరంగి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్బీఐ-90 క్వీజ్‌పై అవగాహన




**ఉద్యమ కెరటం, కాగజ్ నగర్ టౌన్ :** భారత రిజర్వ్ బ్యాంక్ ఏర్పాటై తొంబై సంవత్సరాలు కావస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న క్వీజ్‌పై మంగళవారం కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు జిల్లా లీడ్ బ్యాంక్, కళాశాల కెరీర్ కౌన్సెలింగ్ విభాగాల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కే శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులు ఈ క్వీజ్‌లో పాల్గొనడం ద్వారా విలువైన బహుమతులు గెలుచుకోవడంతో పాటు పోటీతత్వం పెంచడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అనంతరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కౌన్సిలర్ ఎస్ శ్రీకాంత్ ఆర్బీఐ%-%90 క్వీజ్ గురించి విద్యార్థులకు వివరించారు. కెరీర్ గైడెన్స్ సెల్ ఇన్‌చార్జి డాక్టర్ లక్ష్మీనరసింహం మాట్లాడుతూ విద్యార్థులకు బ్యాంకింగ్ రంగం, డిజిటల్ లావాదేవీలు, కరెన్సీ, దేశ ఆర్థిక వ్యవస్థలో ఆర్బీఐ పాత్ర.. మొదలైన అంశాలపై అవగాహన కల్పించడానికి ఈ ప్రత్యేక క్వీజ్ కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. మొత్తం నాలుగు దశల్లో జరిగే ఈ క్వీజ్‌పోటీలో రాష్ట్రస్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు రూ.2 లక్షలు, జోనల్ స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు రూ.5 లక్షలు, జాతీయ స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు రూ.10 లక్షలు బహుమతిగా ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులందరూ ఈ పోటీలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కో ఆర్డినేటర్ డీ జనార్దన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్లను మరమ్మతులు చేయించాలి



**ఉద్యమ కెరటం, నేరడిగొండ:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ధ్వంసమైనా రోడ్ల మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఆర్‌అండ్‌బీ ఇంజినీరింగ్ కార్యాలయాన్ని సందర్శించి ఆర్‌అండ్‌బీ ఇన్ చీఫ్ మోహన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బోథ్ నియోజకవర్గంలో దెబ్బతిన్న రోడ్లను వెంటనే మ-రమ్మతులు చేయించాలని కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలో మంజూరు అయిన రోడ్లకు టెండర్ల ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని కోరగా సానుకూలంగా స్పందించిన ఆర్ అండ్ బి ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ మోహన్ తక్షణమే ఆదిలాబాద్ సంబంధిత అధికారులతో మాట్లాడి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివేదికను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా నియోజకవర్గంలో మంజూరు అయిన రోడ్ల టెండర్లు కూడా త్వరగా పూర్తి చేస్తామని అన్నారు. వీరి వెంట మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల్ గౌడ్ ఉన్నారు.

# స్కూల్ అసిస్టెంట్లను నియమించండి



**ఉద్యమ కెరటం, రెబ్బెన :** మండలంలోని ఖైర్గం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్లను నియమించాలని మాజీ ఉప సర్పంచ్ నిక్కొండ వెంకటరమణ చారి సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖైర్గం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల 2004 సంవత్సరముకు ముందు నుండే అప్గ్రేడ్ అయిందని, కానీ అప్పటి నుండి నేటి వరకు కూడా ఈ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్లను నియమించలేదని అన్నారు. నూతనంగా వచ్చిన జీవో నెంబర్ 25, ప్రకారంగా 100 పిల్లలు ఉంటే గణితం లేదా భౌతిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయులను ఇద్దరినీ, నియమించాల్సి ఉందన్నారు. జిల్లా కేంద్రానికి కేవలం 10 కిలోమీటర్ల లోపే ఉన్న పాఠశాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. గ్రామీణ విద్యార్థుల ఆశయాల మేరకు విద్యా ప్రమాణాలు పెంచడానికి రాబోయే డీఎస్సీ నియామకంలో కైర్ గాం ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ల ను . నియమించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ రావు, తుమోజు వెంకటేష్ చారి, లు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో నిమజ్జనోత్సవాలు జరగాలి

## నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి ● ఆదిలాబాద్ పాలనాధికారి రాజర్షి షా

**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవాలని, అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గణేష్ కమిటీ సభ్యులు గణేశ్ మండపాల నిర్వాహకులు, సంబంధిత అధికారులతో వినాయక నిమజ్జనోత్సవ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న చర్యల గురించి, కమిటీ సభ్యుల సమస్యలను అడిగి తెలుసుకున్న అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు జిల్లా పాలనాధికారి దృష్టికి పలు సమస్యలను తీసుకువెళ్లారు. జిల్లాలోని తిలక్ నగర్, క్రాంతి నగర్, మహాలక్ష్మి వాడ, తదితర చోట్ల రోడ్లు సరిగా లేవని, తాత్కాలిక మరమ్మత్తులు చేయించాలని, పలు చోట్ల ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని, నక్షత్ర ఆసుపత్రి నుండి నటరాజ్ థియేటర్, తదితర చోట్ల అడ్డంగా ఉన్న కరెంట్ , జియో తీగలను తొలగించాలని, మునిసిపాలిటీ ద్వారా అడ్డంగా ఉన్న చెట్లను, కొమ్మలను తొలగించి రాకపోకలకు అంతరాయం కలగకుండా చూడాలని కోరారు. అంబేద్కర్ చౌక్,గాంధీ చౌక్,అశోక్ చౌక్ లలో నిమజ్జనం రోజూ తాగునీటిని ఏర్పాటు చేయాలని, మండపాల దగ్గర హెల్ప్ లైన్ నెంబర్ తప్పనిసరిగా ఏర్పాటు, కెఆర్కె కాలనీ లో నీటి ఎద్దడి చాల ఎక్కువగా ఉందని, ఆటెండర్ కాలనీ లలో వీధి దీపాలు ఏర్పాటు, విద్యుత్ తీగలు సరి చేయాలని, పశువులు రోడ్ల పైకి రాకుండా గోశాల కు తరలించాలని, మొబైల్ టాయిలెట్స్ , జనరేటర్ ఏర్పాటు, అన్ని గణేష్ మండపాల వద్ద బ్లీచింగ్ పౌడర్ చాల్లాలని, తదితర కలెక్టర్ దృష్టికి తేగా,సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో అక్కడ సందర్శించి పరిష్కరించాలని అన్నారు. ఎలాంటి అపశ్రు



తులు తావులేకుండా ఆనందోత్సాహాల నడుమ భక్తి శ్రద్ధలతో నిమజ్జనోత్సవం జరుపుకునేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి వదంతులను నమ్మవద్దని,గణేష్ ఉత్సవాల వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని అన్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు, శోభాయాత్ర కొనసాగే మార్గాలలో సీ.సీ కెమెరా నిఘా ఉండేలా చూడాలని, గతేడాదితో పోలిస్తే ఈసారి అదనంగా వినాయక ప్రతిమలు ప్రతిష్టించడం జరిగిందని, ఇందుకు అనుగుణంగా బందోబస్తు ఏర్పాట్లు ఉండాలని, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, వినాయక చౌక్ నుండి శోభాయాత్ర ప్రారంభం కానుండగా, భారీ విగ్రహాలను నిమజ్జనం చేసే దారిలో ఉన్న రోడ్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రోడ్లకు ఇరువైపులా అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను పైకి భిగించాలని సూచించారు. భారీ విగ్రహాల నిమజ్జనం కోసం క్రేన్లను అందుబాటులో ఉంచాలని, తగిన లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, గజ ఈత గాళ్లను సిద్ధంగా ఉంచాలని నిమజ్జనోత్సవంలో ఏ చిన్న ప్రమాదానికి కూడా ఆస్కారం లేకుండా ముందు జాగ్రత్త చర్యలన్నీ చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా వినాయక నిమజ్జన శోభాయాత్రకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు సంబంధించి అధికారులను నియమించడం జరిగిందనీ అన్నారు. ప్రధానంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా, నీటిలో మునిగి గల్లంతు కావడం, రోడ్డు ప్రమాదాలకు గురి కావడం వంటి ఘటనలు ఎక్కువగా జరిగేందుకు ఆస్కారం ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్, ఫైర్, ఆర్ అండ్ బీ,విద్యుత్ పంచాయతీరాజ్, ఫిషరీస్ తదితర శాఖలన్నీ సమన్వయంతో పని చేయాలని తెలిపారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, ట్రైనీ కలెక్టర్ అభి గ్యాన్, ఆర్డిఓ వినోద్ కుమార్, తహసిల్దార్, విద్యుత్, మున్సిపల్, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక, ఫిషరీస్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు , గణేశ్ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గోన్నారు.



# సెంట్రలైజ్డ్‌కిచెన్ విధానాన్ని ఉపసంహరించుకోవాలి


## ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ :** మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ కోరారు. మంగళవారం కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సెంట్రలైజ్డ్‌కిచెన్ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, 25 సంవత్సరాల నుండి సుమారుగా 54,000 మంది కార్మికులు చాలీచాలని వేతనాలు తీసుకుంటూ స్కూల్ పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని, కానీ ప్రభుత్వం వీరందరినీ శ్రమ దోపిడీకి గురిచేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వంట కార్మికులకు ఉద్యోగ భద్రత కోసం జీవోను విడుదల చేయాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన రూ.10 వేల వేతనం చెల్లించేలా జీవో విడుదల చేయాలని అన్నారు. మెనూ చార్జీలు రూ.25 ఇవ్వాలని, కోడిగుడ్డు, గ్యాస్, వంట సరుకులు ప్రభుత్వమే ఇవ్వాలని, పెండింగులో ఉన్న బిల్లులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టీ దివాకర్, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు కాంతమ్మ, ప్రధాన కార్యదర్శి బుజ్జమ్మ, ఉపాధ్యక్షురాలు ఎస్ విజయ, ఎం లక్ష్మి, కోశాధికారి ఆశక్క తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ అచీవ్ మెంట్ సర్వేలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి

## అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఉద్యమ కెరటం, తిర్యాణి :** నేషనల్ అచీవ్ మెంట్ సర్వే 2024లో మన జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లాలోని తిర్యాణి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మాక్ టెస్ట్-1 నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ అచీవ్మెంట్ సర్వే దేశ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా 3 మాక్ టెస్టులు నిర్వహించడంతో పాటు వారంతపు పరీక్షలు నిర్వహించి విద్యార్థులు నేషనల్ అచీవ్మెంట్ సర్వేలో అత్యున్నత ఫలితాలు సాధించేలా కృషి చేయాలని తెలిపారు. మాక్ టెస్ట్-1 రాస్తున్న 6, 9 తరగతుల విద్యార్థులకు అవలంబిస్తున్న ప్రత్యేక బోధన పద్ధతులు, 10వ తరగతి విద్యార్థులకు సంబంధించి పాఠ్యాంశాల బోధన వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్యను బోధించే విధంగా చర్యలు తీసుకోవాలని, 10వ తరగతి వార్షిక ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం



సకాలంలో పౌష్టిక ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రశ్న పత్రాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని, 2024 లో నిర్వహించే నేషనల్ అచీవ్మెంట్ సర్వే ఫలితాలలో మన జిల్లా అగ్రస్థానంలోహొఉండేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, రిజిస్టర్లు, పరిసరాలు, రోగులకు అందుతున్న వైద్య సేవలను వివరాలను పరిశీలించారు. వివిధ రకాల అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణ కొరకు పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల శుభ్రత ఆవశ్యకత, కాచి చల్లార్చి వడపోసిన త్రాగునీటి తాగాలని, వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ అకాడమిక్ పర్యవేక్షక అధికారి ఉప్పులేటి శ్రీనివాస్, వైద్యాధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమ కెరటం
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
బుధవారం
11 సెప్టెంబర్ 2024




# న్యూజిలాండ్‌తో చారిత్రాత్మక టెస్టుకు అడ్డంకులు

## అఫ్గనిస్తాన్ క్రికెట్ బోర్డు తీవ్ర అసంతృప్తి

న్యూజిలాండ్‌తో తమ చారిత్రాత్మక టెస్టు మ్యాచ్‌కు అడ్డంకులు ఎదురైన నేపథ్యంలో అఫ్గనిస్తాన్ క్రికెట్ బోర్డు(ఏసీబీ) అధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నోయిడా స్టేడియంలో పరిస్థితి చాలా దారుణంగా ఉందని.. కనీస వసతులు కూడా లేవంటూ పెదవి విరిచారు. ఇలాంటి చోట ఇంకోసారి అడుగు కూడా పెట్టబోమంటూ ఘాటు విమర్శలు చేశారు. తటస్థ వేదికలపై కాగా తమ దేశంలో అంతర్జాతీయ మ్యాచ్‌లు నిర్వహించే పరిస్థితి లేదు కాబట్టి తాము ఆడే మ్యాచ్‌లను తటస్థ వేదికలపై ఆడుతోంది అఫ్గన్ జట్టు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లేదంటే భారత్ వేదికగా ప్రత్యర్థి జట్లకు ఆతిథ్యం ఇస్తోంది. ఇందులో భాగంగా గతంలో గ్రేటర్ నోయిడాలోని షాహిద్ విజయ్ పాతిక్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను హోం గ్రౌండ్‌గా చేసుకుని పలు మ్యాచ్‌లు ఆడింది అఫ్గన్ జట్టు. ఈ క్రమంలో న్యూజిలాండ్ వంటి పటిష్ట జట్టుతో తొలిసారి టెస్టు ఆడేందుకు సిద్ధమైన మరోసారి నోయిడాకు విచ్చేసింది. అయితే, సోమవారం (సెప్టెంబరు 9) మొదలుకావాల్సిన అఫ్గన్- కివీస్ మ్యాచ్‌కు ప్రతికూల పరిస్థితులు అడ్డుపడ్డాయి. ఫలితంగా ఇరుజట్ల మధ్య మొదలుకావాల్సిన ఏకైక టెస్టు తొలి రోజు ఆట పూర్తిగా రద్దయ్యింది. నిజానికి సోమవారం ఏమాత్రం వర్షం కురవనేలేదు. కానీ కొన్నిరోజుల పాటు కురిసిన కుండపోత వర్షాల వల్ల నోయిడా స్పోర్ట్స్ కాంప్లెక్స్ మైదానం చిత్తడిగా మారింది. మ్యాచ్ ఆడేందుకు గ్రౌండ్ ఏమాత్రం అనుకూలంగా లేదు. దీంతో ఆటగాళ్లు మైదానంలో దిగే అవకాశమే లేకపోవడంతో పలుమార్లు స్టేడియాన్ని పరిశీలించిన ఫీల్డు అంపైర్లు కుమార ధర్మసేన, షర్ఫుద్దౌలా చేసేదేమి లేక తొలిరోజు ఆటను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ ఏదీ ఇక్కడ లేకపోవడంతో మైదానం తడారిపోయేందుకు ఎండకాయాల్సిందే! కాబట్టి.. దీని కారణంగా మ్యాచ్‌పై ఎన్నిరోజులు ప్రభావం పడుతుందో స్పష్టంగా చెప్పడం కష్టం. ఈ నేపథ్యంలో అఫ్గన్ బోర్డు అధికారులు తమ అసంతృప్తిని వెళ్లగక్కారు. "ఇక్కడి పరిస్థితి చెత్తగా ఉంది. ఇంకోసారి ఇక్కడకు రాకూడదని నిశ్చయించుకున్నాం. ఇక్కడ కనీస వసతులు లేవు. మా ఆటగాళ్లు కూడా నిరాశకు లోనయ్యారు. నిజానికి.. గతంలో మేము ఇక్కడకు వచ్చినపుడు కూడా పరిస్థితి ఇలాగే ఉంది. అందుకే ముందుగానే సంబంధిత అధికారులతో మాట్లాడాము. మాకు ఎలాంటి ఇబ్బంది కలగబోదని స్టేడియం వాళ్లు హామీ ఇచ్చారు. కానీ ఇక్కడ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. గతంలో కంటే ఏమాత్రం అభివృద్ధి చెందలేదు" అని అసహనం వ్యక్తం చేశారు. కాగా ఈ మ్యాచ్ షెడ్యూల్ ఖరారు కాగానే.. అఫ్గనిస్తాన్ కెప్టెన్ హష్మతుల్లా షాహిది బీసీసీఐ, ఏసీబీని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశాడు. భారత్ తమకు సొంతగడ్డ లాంటిదని.. ఇక్కడ తాము ఆడబోయే మ్యాచ్‌కు మంచి వేదికను ఏర్పాటు చేయాలని కోరాడు. అయితే, పరిస్థితి మాత్రం ఇందుకు భిన్నంగా ఉండటంతో అతడు కూడా నిరాశకు లోనైనట్లు తెలుస్తోంది. కాగా 2017లో టెస్టు హోదా పొందిన అఫ్గనిస్తాన్ ఇప్పటి వరకు తొమ్మిది మ్యాచ్‌లు ఆడి మూడింట గెలిచి.. ఆరింట ఓడిపోయింది. ఇక న్యూజిలాండ్‌తో అఫ్గన్ ఆడుతున్న తొలి టెస్టు ఇదే!

## నా వరల్డ్ రికార్డును బ్రేక్ చేసే మొనగాడే లేడు : మురళీధరన్




టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా శ్రీలంక స్పిన్ దిగ్గజం ముత్తయ్య మురళీధరన్ ఉన్నాడు. టెస్టు ఫార్మాట్‌లో ఏకంగా 800 వికెట్స్ పడగొట్టాడు. 1992-2010 మధ్య 133 టెస్ట్ మ్యాచ్‌లలో ముత్తయ్య ఈ రికార్డు నెలకొల్పాడు. దివంగత లెగ్ స్పిన్నర్ షేన్ వార్న్ 145 మ్యాచ్‌లలో 708 వికెట్స్ తీసి రెండో స్థానంలో ఉన్నాడు. ఇంగ్లండ్ మాజీ పేసర్ జేమ్స్ అండర్సన్ 188 టెస్టుల్లో 704 వికెట్స్ తీశాడు. ముత్తయ్యకు దరిదాపుల్లో కూడా ఎవరూ లేరు. దాంతో తన రికార్డును ఏ బౌలర్ బ్రేక్ చేయలేడని మాజీ ఆఫ్ స్పిన్నర్ అంటున్నాడు. ప్రస్తుత క్రికెటర్లు టీ20 ఫార్మాట్‌పైనే దృష్టి సారిస్తున్నారని, అందుకే తన రికార్డు దరిదాపుల్లోకి కూడా ఎవరూ రావడం లేదన్నాడు. అదే సమయంలో టెస్టు క్రికెట్ భవిష్యత్తుపై ముత్తయ్య మురళీధరన్ ఆందోళన వ్యక్తం చేశాడు. ఇంగ్లీష్ వార్తాపత్రిక డైలీ మెయిల్‌తో మాట్లాడుతూ.. 'ప్రతి దేశం ఏడాదిలో ఆరు లేదా ఏడు టెస్ట్ మ్యాచ్‌లు మాత్రమే ఆడుతుంది. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా యాషెస్ సిరీస్ ఆడుతున్నాయి. ఈ సిరీస్‌కు ప్రేక్షకాదరణ ఉండొచ్చు. కానీ కొన్ని దేశాల్లో చాలామంది టెస్ట్ క్రికెట్ చూడట్లేదు. దాంతో టెస్టు మ్యాచ్‌ల సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది' అని అన్నాడు. 'టెస్ట్ ఫార్మాట్‌లో నా 800 వికెట్ల రికార్డును మరో బౌలర్ అధిగమించడం కష్టం. ఎందుకంటే ప్రస్తుత క్రికెటర్లు పొట్టి ఫార్మాట్‌లో ఆడేందుకే ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నారు. మా కాలంలో ఆటగాళ్లకు 20 ఏళ్ల కెరీర్ ఉండేది. ఇప్పుడు క్రికెటర్ల కెరీర్ పూర్తిగా తగ్గిపోయింది' అని ముత్తయ్య మురళీధరన్ చెప్పాడు. ప్రస్తుత ఆటగాళ్లలో నాథన్ లైయన్ (530), ఆర్ అశ్విన్ (516) మాత్రమే 500 వికెట్ల క్లబ్ లో ఉన్నారు. ఈ ఇద్దరు మరో 2-3 ఏళ్లు ఆడే అవకాశముంది. 800 వికెట్ల మార్క్‌ను వీరు అందుకోవడం అసాధ్యమే.



## జట్టు కూర్పుపై ముంబై యాజమాన్యం దృష్టి

ఐపీఎల్ 18వ సీజన్ కోసం అన్ని టీమ్స్ రూపురేఖలు మారిపోబోతోనున్నాయి. ఏడాది చివర్లో జరగనున్న మెగా వేలం కోసం ఫ్రాంచైజీలు రెడీ అవుతున్నాయి. గత సీజన్ ముంబై ఇండియన్స్ గా పీడకలగా మిగిలింది. ఐపీఎల్ లో మోస్ట్ సక్సెస్ ఫుల్ గా పేరున్న ముంబై ఎన్నడూ లేని విధంగా చెత్త ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచింది. దీంతో ఈ సారి జట్టు కూర్పుపై పూర్తిస్థాయిలో ముంబై యాజమాన్యం దృష్టి పెట్టింది. పలువురు స్టార్ ప్లేయర్స్ ను వేలంలోకి వదిలేయడం ఖాయమైంది. అదే సమయంలో కొత్తగా యువ ఓపెనర్లపై ఫోకస్ పెట్టినట్టు సమాచారం. రోహిత్ శర్మ ముంబైకి గుడ్ బై చెబుతాడన్న వార్తల నేపథ్యంలో ముంబై ఓపెనింగ్ కాంబినేషన్ ను స్ట్రాంగ్ చేయాలని డిసైడయింది. దీని కోసం రోహిత్ స్థానంలో ధాటిగా ఆడే ఓపెనర్లపై కన్నేసింది. వేలంలో సన్ రైజర్స్ హైదరాబాద్ ప్లేయర్ అభిషేక్ శర్మ కోసం ముంబై ప్రయత్నించే ఛాన్సుంది. గత సీజన్ లో అభిషేక్ 204 స్ట్రైక్ రేట్ తో 484 పరుగులతో అదరగొట్టాడు. ట్రేడింగ్ ద్వారా ఈ యువ ఓపెనర్ ను తీసుకోవాలని అనుకుంటోంది. అలాగే లక్నో కెప్టెన్ కెఎల్ రాహుల్ వేలంలోకి రావడం ఖాయమని వార్తలు వినిపిస్తుండడంతో అతని కోసం బిడ్ వేసే ఛాన్సుంది. హార్థిక్ పాండ్యాకు రాహుల్ తో మంచి రిలేషన్ ఉండడంతో అతన్ని తీసుకునే అవకాశాలున్నాయి. ఇక కోల్ కతాకు ఆడుతున్న ఫిల్ సాల్ట్ పై కూడా ముంబై కన్నేసినట్టు సమాచారం. గత సీజన్ లో 182 స్ట్రైక్ రేట్ తో 435 రన్స్ చేసిన సాల్ట్ ను కూడా ముంబై వేలంలో తీసుకునే ఛాన్సుంది.



## ప్రపంచ రికార్డ్ సృష్టించిన ఇంగ్లాండ్

### 275 పరుగుల తేడాతో ఐర్లాండ్ పై విజయం

బెల్‌ఫాస్ట్‌లో సోమవారం జరిగిన రెండో వన్డేలో ఇంగ్లండ్ మహిళా క్రికెట్ జట్టు అద్భుత ప్రదర్శన చేసి ఐర్లాండ్‌ను 275 పరుగుల తేడాతో ఓడించింది. ఈ అద్భుత విజయంతో ఇంగ్లండ్ 2-0తో సిరీస్‌ని కైవసం చేసుకుంది. ఈ విజయంతో ఇంగ్లండ్ తన 31 ఏళ్ల రికార్డును బ్రేక్ చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 320 పరుగులు చేసింది. ఓపెనర్ టామీ బ్యూమాంట్ 139 బంతుల్లో 150 పరుగులు నాటౌట్‌గా నిలిచింది. అలాగే ఫ్రెయా కెంప్ 47 బంతుల్లో 65 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ లో టామీ బ్యూమాంట్ వన్డేల్లో 10వ సెంచరీని నమోదు చేసింది. నాట్ స్కివర్ బ్రంట్ ను అధిగమించి మహిళలలో ఇంగ్లాండ్ తరపున అత్యధిక సెంచరీలు చేసిన క్రీడాకారిణిగా ఆమె నిలిచింది. లక్ష్యాన్ని ఛేదించే సమయంలో ఐర్లాండ్‌కు ఆరంభం చాలా ఘోరంగా ఉంది. ఐర్లాండ్ తొలి ఓవర్ లోనే రెండు వికెట్లు కోల్పోయింది. స్టాండ్ ఇన్ కెప్టెన్ కేట్ క్రాస్ తొలి ఓవర్‌లోనే గాబీ లూయిస్ (0), అమీ హంటర్ (2)లకు పెవిలియన్ దారి పట్టించారు. ఈ తొలి షాక్ నుంచి తేరుకోలేకపోయిన ఐర్లాండ్ జట్టు కేవలం 16.5 ఓవర్లలో 45 పరుగులకే ఆలౌటైంది. ఐర్లాండ్ జట్టులో ఉనా రేమండ్ హెూయ్ అత్యధికంగా 22 పరుగులు చేసింది. ఉనా ఒక్కటే రెండంకెల స్కోరుకు చేరుకోగా, నలుగురు బ్యాట్స్‌మెన్ ఖాతాలు కూడా తెరవలేదు. ఇంగ్లండ్ కెప్టెన్ కేట్ క్రాస్ 4 ఓవర్లలో 8 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసింది. అదే సమయంలో లారెన్ ఫైలర్ 6 ఓవర్లలో 10 పరుగులిచ్చి 3 వికెట్లు తీసుకుంది. ఫ్రెయా కెంప్, జార్జియా డేవిస్ చెరో రెండు వికెట్లు తీశారు.

## వైస్ కెప్టెన్‌గా బుమ్రాను ఎందుకు తొలగించారు?




టెస్టు క్రికెట్, వన్డే క్రికెట్, టీ20 క్రికెట్ ఇలా ప్రతి ఫార్మాట్ లో అద్భుతమైన బౌలింగ్ తో రికార్డుల మోత మోగిస్తూ స్టార్ బౌలర్ గా కొనసాగుతున్నాడు భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా. టెస్టు క్రికెట్ లో అత్యంత వేగంగా 150 వికెట్లు తీసిన భారత పేసర్ గా రికార్డు సృష్టించిన ఈ స్టార్ క్రికెటర్ టెస్టు క్రికెట్ లో ఒక ఓవర్ లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా కూడా ఘనత సాధించాడు. మొత్తంగా టెస్టు క్రికెట్ లో అద్భుతమైన రికార్డు కెరీర్ కలిగిన బుమ్రా విషయంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఇప్పుడు తీసుకున్న నిర్ణయం క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. సెప్టెంబర్ 19 నుంచి బంగ్లాదేశ్‌తో ప్రారంభం కానున్న 2 టెస్టుల సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్ కోసం బీసీసీఐ 16 మంది సభ్యులతో కూడిన భారత జట్టును ప్రకటించింది. బంగ్లాదేశ్‌తో జరిగే 2-టెస్టుల సిరీస్‌కు విశ్రాంతి ఇవ్వనున్నారనే చర్చల మధ్య జస్ప్రీత్ బుమ్రాను కూడా జట్టులో చేర్చారు. ఆశ్చర్యకరంగా తొలి టెస్టుకు ప్రకటించిన జట్టులో అతని పేరు కూడా ఉంది. వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ కూడా దాదాపు 20 నెలల తర్వాత టెస్టు జట్టులోకి వచ్చాడు. టెస్టు సిరీస్ కోసం ప్రకటించిన భారత జట్టులో కొంత మంది సీనియర్ స్టార్ ప్లేయర్లు ఎంట్రీ ఇవ్వగా, మరికొందరు కీలక ఆటగాళ్లు కూడా దూరమయ్యారు. అయితే, వైస్ కెప్టెన్ లేకపోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. భారత్ తన చివరి టెస్టు సిరీస్‌లో ఇంగ్లండ్‌తో తలపడినప్పుడు, జస్ప్రీత్ బుమ్రా వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అయితే, ఈసారి అలాంటి పాత్రను సెలెక్టర్లు ఇవ్వలేదు. అయితే, బుమ్రా విషయంలో వైస్ కెప్టెన్ ను సెలక్టర్లు ఎందుకు తొలగించారని క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్ నడుస్తోంది. జట్టులో స్టార్ ప్లేయర్లుగా ఉన్న కేఎల్ రాహుల్, రిషబ్ పంత్, విరాట్ కోహ్లీలతో పాటు బుమ్రా జట్టులోని అగ్రశ్రేణి ఆటగాళ్లలో ఒకరిగా కొనసాగుతున్నాడు. కోహ్లీకి అధికారికంగా నాయకత్వ బాధ్యతలు ఇవ్వలేరు. ఎందుకంటే అతను ఇప్పటికే జట్టుకు కెప్టెన్‌గా పనిచేసి వైదొలిగాడు. అతని స్థానంలో రోహిత్ శర్మ కెప్టెన్ అయ్యాడు. మరోవైపు భారత టెస్టు జట్టు కెప్టెన్సీ రేసులో రాహుల్, పంత్ కూడా ఉన్నారు. అయితే, వీరిద్దరూ బంగ్లాదేశ్ టెస్టుకు టీమ్ లో ఉండగా, వీరికి కూడా వైస్ కెప్టెన్సీని ఇవ్వలేదు. టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లి చాలా కాలం తర్వాత జట్టులోకి తిరిగి వచ్చాడు. తన రెండో బిడ్డ పుట్టినందుకు విరామం తీసుకోవడంతో స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు టెస్టుల సిరీస్‌కు దూరమయ్యాడు. ఇప్పుడు బంగ్లాదేశ్ టెస్టు ఫార్మాట్ లోకి మళ్లీ వస్తున్నాడు. ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ కూడా జట్టులోకి తిరిగి వస్తాడని క్రికెట్ వర్గాల్లో చర్చ సాగింది. అయితే, అతనిని జట్టులో చేర్చుకోలేదు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన అన్‌క్యాప్డ్ లెఫ్టార్మ్ ఫాస్ట్ బౌలర్ యష్ దయాల్ ఈ సిరీస్ తో అరంగేట్రం చేయనున్నాడు. డిసెంబర్ 2022 వరకు మిర్పూర్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో, చివరి టెస్టు ఆడిన కొన్ని రోజుల తర్వాత డిసెంబర్ 30న రోడ్డు ప్రమాదంలో పంత్ గాయపడ్డాడు. దాదాపు సంవత్సరం తర్వాత ఐపీఎల్ తో గ్రౌండ్ లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఇప్పుడు టెస్టు జట్టులోకి కూడా వచ్చాడు. ఇక మహ్మద్ షమీ టెస్టు జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు. వన్డే ప్రపంచ కప్ నుంచి షమీ గాయంలో బాధపడుతున్నాడు. ప్రస్తుతం ఎన్సీఏ వైద్యుల పర్యవేక్షణలో ఉన్న అతను ఇంకా పూర్తిగా ఫిట్‌గా లేడు. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ గతంలో షమీ ఫిట్‌నెస్ సాధిస్తాడని ఆశాభావం వ్యక్తం చేసినా అది జరగలేదు.

### బంగ్లాదేశ్‌తో తొలి టెస్టుకు భారత జట్టు

రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, , జస్ప్రీత్ బుమ్రా, యష్ దయాల్.

ఉద్యమ కెరటం
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY





## చిత్రీకరణ ముగింపులో 'రాజాసాబ్'

ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న 'రాజా సాబ్' చిత్రీకరణ పరుగులు పెడుతోంది. ప్రస్తుతం హైదరాబాద్ పరిసరాల్లో ప్రభాస్, కథానాయికలు, కొద్దిమంది హాస్యనటులపై కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. మారుతి దర్శకత్వంలో టి.జి.విశ్వప్రసాద్ నిర్మిస్తున్న చిత్రమిది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్‌తోపాటు మరో కథానాయిక ఇందులో నటిస్తోంది. హారర్ అంశాలతో కూడిన రొమాంటిక్ చిత్రమిది. ప్రభాస్ స్టైలిష్ అవతారంలో సందడి చేయనున్నారు. ప్రభాస్ చేతిలో చాలా సినిమాలే ఉన్నా, కొంతకాలంగా 'రాజా సాబ్' సినిమాపైనే దృష్టి కేంద్రీకరించారు. దాంతో సినిమా శరవేగంగా సాగుతోంది. వచ్చే వేసవి సందర్భంగా ఏప్రిల్ 10న ఈ సినిమాని పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారు. ప్రభాస్ సినిమాలకు తగ్గట్టుగానే భారీ హంగులతో 'రాజాసాబ్' రూపొందుతోంది. తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు.



## సల్మాన్ సికిందర్‌లో కాజల్ అగర్వాల్

బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ప్రాజెక్ట్ 'సికందర్'. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 2025 ఈద్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. సికిందర్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని తెలిసిందే. తాజాగా ఈ మూవీలో మరో భామ కూడా చేరిపోయింది. ఇంతకీ ఎవరా బ్యూటీ అనుకుంటున్నారా..? టాలీవుడ్ కలువ కండ్ల సుందరి కాజల్ అగర్వాల్ మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్నట్టు వచ్చిన వార్తలు నిజమయ్యాయి. సికిందర్ టీంలోకి కాజల్‌కు స్వాగతం పలుకుతూ.. సెట్స్‌లో జాయిన్ అయిన విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు. మరి మురుగదాస్ ఈ ఇద్దరు భామలను ఎలాంటి పాత్రల్లో చూపించబోతున్నాడన్నది సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. సమాజంలోని అవినీతి, నేరాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తి కథ నేపథ్యంలో సికిందర్ ఉండబోతుందని బీటౌన్ సర్కిల్ సమాచారం. ఓ వైపు ఎమోషన్స్‌ను హైలెట్ చేస్తూనే.. మరోవైపు హై ఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్‌తో సికిందర్ సాగనుందట. ఈ చిత్రంలో పాపులర్ యాక్టర్ సత్యరాజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు.

## 27న విడుదలకు సిద్ధంగా దేవర

### చిత్ర ప్రమోషన్‌లలో తారలు బిజీ

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'దేవర' భారీ అంచనాల మధ్య సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే పాటలతో పలు రికార్డులు సొంతం చేసుకున్న ఈ సినిమా తాజాగా మరో ఘనతను తన ఖాతాలో వేసుకుంది. ఇటీవల ఓవర్సీస్‌లో దీని ప్రీసేల్ టికెట్ బుకింగ్స్ ఓపెన్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోన్న ఈ సినిమా ట్రైలర్ నేడు విడుదల కానుంది. ఇది రిలీజ్ కావడానికి ముందే ఓవర్సీస్‌లో ప్రీసేల్ బుకింగ్‌తో మిలియన్ డాలర్ల మార్క్‌ను చేరుకుంది. దీంతో నార్త్ అమెరికన్ బాక్సాఫీస్‌లో అత్యంత వేగంగా టికెట్ల ప్రీసేల్ ద్వారానే వన్ మిలియన్ డాలర్ల మార్క్‌ను చేరిన సినిమాగా 'దేవర' నిలిచింది. ట్రైలర్ కూడా రిలీజ్ కాకముందే ఈ ఘనత సాధించిన మొదటి భారతీయ చిత్రంగా రికార్డు నెలకొల్పింది. దీంతో ఎన్టీఆర్ అభిమానులు సంబరపడుతున్నారు. ట్రైలర్ రిలీజ్ అయ్యాక ఈ సంఖ్య మరింత పెరిగి మరిన్ని రికార్డులు నెలకొల్పే అవకాశముందని అనుకుంటున్నారు. ముంబయిలో 'దేవర' ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్‌లో జరుగుతున్నాయి. ఎన్టీఆర్, జాన్వీకపూర్, సైఫ్ అలీఖాన్‌లు వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొని సినిమా విశేషాలు పంచుకుంటున్నారు. ఈ సినిమాతో జాన్వీ కపూర్ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నారు. విస్మరణకు గురైన ఓ తీర ప్రాంత నేపథ్య కథతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. రెండు భాగాలుగా ఇది ప్రేక్షకుల ముందుకురానుంది.




## యాక్సిడెంట్ అయ్యింది.. కోలుకుంటున్నా

### నటి రష్మిక మందన్నా



సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే...నటి రష్మిక మందన్నా ఈ మధ్య ఎక్కువగా కనిపించడం లేదు. ఆమెపై ఎలాంటి వార్తలు వినిపిం చలేదు. ఈక్రమంలో తాజాగా రష్మిక మంధన్నానే ముందుకు వచ్చి అసలు విషయాన్ని వెల్లడించింది. గత నెల రోజులుగా నేను యాక్టివ్‌గా లేను. గత నెలలో నాకు యాక్సిడెంట్ అయ్యింది ఇప్పుడు కోలుకున్నాను అంటూ తన ఇన్స్టాలో పోస్ట్ పెట్టింది. ప్రస్తుతం వైద్యుల సూచన మేరకు ఇంట్లోనే ఉంటున్నానని, త్వరలోనే మళ్లీ షూటింగ్స్ కు హాజరవుతానని రష్మిక తెలిపింది. అంతేకగాక జీవితం చాలా విలువైనది. జాగ్రత్తగా ఉండండి. రేపనేది ఉంటుందో లేదో తెలీదు. హ్యాపీగా జీవించండిస అంటూ తన పోస్ట్‌లో రాసుకొచ్చింది. ఇప్పుడీ పోస్టు సామాజిక మాద్యమాల్లో బాగా వైరల్ అవుతుంది. ఇదిలాఉండగా అసలు ప్రమాదం ఎలా జరగింది, షూటింగ్‌లో అయిందా లేక ట్రావెలింగ్‌లో ఏమైనా అయిందా అనే విషయాన్ని చెప్పలేదు. రష్మిక స్పీడుగా కోలుకోవాలని ఆమె అభిమానులు ప్రార్థిస్తున్నారు. ఇక రష్మిక నటించిన పుష్ప2, కుబేర సినిమాలు ఈ డిసెంబర్‌లో విడుదలవనుండగా సల్మాన్‌ఖాన్‌తో చేస్తున్న బాలీవుడ్ చిత్రం సికిందర్ వచ్చే సంవత్సరం రంజాన్‌కు రిలీజ్ కానుంది. ఇవిగాక రెయిన్ బో, ది గర్ల్‌ఫ్రెండ్ అనే రెండు తెలుగులో చిత్రాల్లో ప్రస్తుతం రష్మిక నటిస్తోంది.